నేటి దినపత్రిక
18వ వసంతంలోకి..
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
గురువారం 12 సెప్టెంబరు 2024 పేజీలు 8

## వినాయకునికి ఎంపి మాగుంట, దామచర్ల అనీష్ లక్ష్మి ప్రత్యేక పూజలు



4లో

## వరద ముంపు ప్రాంతంలో
# పర్యటించిన ఎమ్మెల్యే దామచర్ల

### ఒంగోలు నుండి 10 వేల వాటర్ బాటిళ్ళ తరలింపు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వరదలతో అతలాకుతలం అయిన విజయవాడ ప్రజలు ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ముంపు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. బాధితుల్లో మనోధైర్యం నింపుతూ వారికి కావాల్సిన అవసరాలను తీరుస్తున్నారు. బుధవారం 3వ రోజున 5వ డివిజన్‌లో నాయకులతో కలిసి పర్యటించి వారు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. డివిజన్‌లో బాధితులకు అభ్యర్థన



మేరకు ఒంగోలు నుండి 10 వేల వాటర్ బాటల్స్ ఒక్క లారీలో విజయవాడకు తరలించారు. వాటిని భాదితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# వరద విపత్తులో నష్టపోయిన వారిని కేంద్రం ఆదుకుంటుంది

### కేంద్ర కమిటీ బృందం అధికారి, ఎం ఓ ఏ డైరెక్టర్ వ్యాగ్ మోరే




**బాపట్ల మేజర్‌న్యూస్:** భారీ వర్షాలకు, వరద దాటికి నష్టపోయిన బాపట్ల జిల్లాకు కేంద్రం నిధులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని కేంద్ర కమిటీ బృందం అధికారి, ఎం ఓ ఏ డైరెక్టర్ వ్యాగ్ మోరే తెలిపారు.కేంద్ర బృందం బుధవారం బాపట్ల జిల్లాకు చేరుకుంది. వరద నష్టంపై వేమూరులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను బృందం పరిశీలించింది. నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నష్టం అంచనాలపై జిల్లా అధికారులతో కేంద్ర బృందం అధికారులు సమావేశం అయ్యారు. బాపట్ల జిల్లాలో అన్ని రకాలుగా జరిగిన నష్టం వివరాలను కేంద్ర బృందానికి జిల్లా కలెక్టర్ తెలిపారు. వరద నష్టంపై ప్రాథమికంగా రూపొందించిన అంచ నాల వివరాలను కేంద్ర బృందానికి నివేదించారు. వరద విపత్తుతో నష్టపోయిన వారిని కేంద్రం ప్రభుత్వం ఆదుకుంటుందని కేంద్ర బృందం అధికారి వ్యాగ్ మోరే చెప్పారు. ప్రత్యక్షంగా బాపట్ల జిల్లాలో పరిశీలిం చిన అంశాలను కేంద్రానికి నివేదిస్తామన్నారు. అన్ని విధాలుగా మేలు జరిగేలా చూస్తామన్నారు. నష్టం అంచనా లపై అధికారాలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరద విపత్తును అధికారులు సమర్థంగా ఎదుర్కొన్నారని చెప్పారు.వరద విపత్తు బాపట్ల జిల్లాను తీవ్ర నష్టానికి గురిచేసిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురయడం, ప్రకాశం బ్యారేజీ నిర్మించిన తర్వాత మొదటి సారి కృష్ణా నది నుంచి 11.44 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిందని కేంద్ర బృందానికి తెలిపారు. 18 ప్రాంతాలలో కరకట్ట బలహీనంగా ఉండడంతో లీక్‌లు ఏర్పడిందన్నారు. వరద ధాటికి 24లంక గ్రామాలు నీటిలో చిక్కుకున్నాయన్నారు. 30 వేల మంది ప్రజలు బాధితులుగా మారారని, 13 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తొమ్మి ది వేల మంది ని తరలించామన్నారు. 9,225



మిగతా 3లో...



## జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా
# విస్తృత పర్యటన

### జామ పంట పరిశీలన, రైతులతో ముఖాముఖి
### జూనియర్ కళాశాల సందర్శన, ప్రభుత్వ వైద్యశాల తనిఖీ

**దోర్నాల, మేజర్‌న్యూస్ :** దోర్నాల మండలంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా విస్తృతంగా పర్యటించారు. తొలుత దోర్నాల మండలం, రామచంద్రకోట గ్రామాన్ని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సందర్శించి జామ పంటను సాగుచేస్తున్న అంబటి తిరుపతి రెడ్డికి సంబంధించిన పొలంను పరిశీలించి రైతుతో మాట్లాడడం జరిగింది. జామ పంట వలన ఎకరానికి ఎంత ఖర్చు అవుతుంది, సంవత్సరానికి ఎంత ఆదాయం వస్తుంది తదితర వివరాలను కలెక్టర్, రైతును అడిగి తెలుసుకున్నారు. ఈ జామ పంట సాగుకు సంబందించిన ప్లాంటేషన్‌కు జాతీయ ఉపాధి హామీ పథకం కింద రైతుకు మూడు సంవత్సరాలకు గాను 4.57 లక్షల రూపాయలు వంద శాతం సబ్సిడీతో మంజూరు చేయడం జరిగిందని, మొదటి సంవత్సరం 2.34 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని ఎపిడి నిర్మల, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు వివరించారు.

**జూనియర్ కళాశాల సందర్శన**

తదుపరి జిల్లాకలెక్టర్ పెద్దదోర్నాల జూనియర్ కళాశాలను మిగతా 3లో...

## రిమ్స్‌లో భార్య డ్యూటీ చేస్తున్న భర్త డాక్టర్ భాషా

### పేషెంట్ల పట్ల మానవత్వం లేని డాక్టర్ బాషా నిర్వాకాలపై సూపరింటెండెంట్‌కు నీలం ఫిర్యాదు

3లో

## అన్న ప్రసాద వితరణ ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం14 వ వార్డు నందు కారుమూరి హనుమంతరావు కాలనీలో భీమా కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గణపతి ఉత్సవాలలో భాగంగా బాపట్ల నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదగా సుమారు 1000 మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జనసేన పార్టీ సమన్వయ కర్త నామన వెంకట శివన్నారాయణ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు, భీమా లీలా కృష్ణ అడ్వకేట్, తెలుగుదేశం,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వరద బాధితులకు 100 చీరలు



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల మున్సిపాలిటీ సీనియర్ లైసెన్స్ సర్వేయర్ ఎస్ వి సుబ్బరాయుడు వరద బాధితుల సహాయార్థం 100 చీరలు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కి అందజేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు, సురేష్ వర్మ పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యత కలిగిన ప్రభుత్వ ఉద్యోగిని ప్రిన్సిపల్ యాతం సౌజన్య



బాపట్ల, మేజర్‌న్యూస్: యాతం సౌజన్య వెదుళ్ళపల్లి వృక్షనగర్ ప్రభుత్వ పాఠశాల నందు ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తూ ఎక్కడ ఆపద వచ్చినా తన వంతు సాయం చేస్తూ ఉదారతను చాటుకుంటున్న సందర్భాలు బాపట్ల పట్టణ ప్రముఖులు నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. బాపట్ల మండలం వెదుళ్ళపల్లి వృక్షనగర్ ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యాతం సౌజన్య బాపట్ల జిల్లా రేపల్లె మండలం పల్లెపాలెం వరద బాధితులు 450 మందికి వెజిటేబుల్ బిర్యాని ప్యాకెట్లు, వాటర్ బాటిల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా యాతం సౌజన్య మాట్లాడుతూ వరదల కారణంగా సర్వం కోల్పోయిన వరద బాధితులకు ఆదుకోవటం మన కనీస ధర్మం అని మనుషులను మానవత్వంతో మనుషులే ఆదుకోవాలన్నారు. బాధితు లకు సహాయం చేయాలని కోరారు.

## వరసిద్ధి వినాయకుడి పూజలో అన్నం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: శ్రీ వరసిద్ధి వినాయక 21 వ వార్షికోత్సవం ఉత్సవ కమిటీ శీలం వారి పాలెం లో వరసిద్ధి వినాయకునికి ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ పాల్గొని పూజలు చేశారు. అనం తరం అన్నసంతర్పణ కార్యక్రమంలో భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# గణనాధునికి పూజలు చేసిన మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: ప్రకృతి వైపరీత్యాలను రాష్ట్రాన్ని కాపాడాలంటూ ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ బీజేపీ నాయకుడు అన్నం సతీష్ ప్రభాకర్ వేడుకున్నారు. బాపట్ల పట్టణం జర్నలిస్టు మిత్రులు ఏర్పాటు చేసిన ద్వితీయ సంవత్సర వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నిమజ్జన కార్యక్రమం మంగళవారం జరుగుతున్న వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త నామన శివన్నారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ, ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ తో పాటు



కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నం సతీష్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా విరుచుకుపడ్డ అకస్మిక వరదల వల్ల అనేకమంది నిరాశ్రయులయ్యారని వేదన చెందారు. ఉండటానికి గూడు తినటానికి తిండి కూడా లేని దుస్థితిలో కట్టుబట్టలతో ఎన్నో కుటుంబాలు దిక్కు తోచని స్థితిలో ఉన్నాయని ఇలాంటి పరిస్థితుల నుండి ప్రజలను కాపాడాలంటూ సతీష్ ప్రార్ధనలు చేశారు. బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ వరద ముంపు ప్రజలు గణనాధుని దయతో త్వరగా కోలుకోవాలని అభిలాషించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండేలా దీవించమంటూ ఎమ్మెల్యే ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, విన్నకోట శ్రీనివాసరావు, బండ్రెడ్డి గోపి, బత్తుల యజ్ఞ సురేష్, జోగి సువర్ణ, రాజా రమేష్, తన్నీరు గోప రాజు తదితర పత్రికా మిత్రులు పాల్గొన్నారు.

# ఓలేరు పల్లెపాలెంలో దుప్పట్లు పంపిణీ

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: అమ్ము కేర్ ట్రస్ట్ సహకారంతో వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్, అమ్ము కేర్ ట్రస్ట్ సభ్యులు దుర్గారావు,సిఐటియు భట్టిప్రోలు మండల కార్యదర్శి జి.సుధాకర్ లు ముఖ్యఅతిథులుగా పాల్గొని పంపిణీ దుప్పట్లు పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కృష్ణానది తీరప్రాంతంలో వరదలు వల్ల భట్టిప్రోలు మండలంలోని కృష్ణానదిలో గ్రామంమైన ఓలేరు పల్లిపాలెం ప్రజలు సర్వం కోల్పోయారన్నారు.అనేకమంది స్పందిస్తూ సహాయం చేస్తున్నారు, దానిలో భాగంగా అమ్ముకేర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా,ట్రస్ట్ సభ్యులు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.130 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఓలేరు గ్రామ విఆర్ఓ,పంచాయతీ అధికారులు,వివిధ ప్రజాసంఘుల




నాయకులు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బాపట్ల జిల్లా అధ్యక్షురాలు కే.ఝాన్సీ, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్. ఆదిలక్ష్మి, వెంకటలక్ష్మి,డివైఎఫ్ఐ యువజన సంఘం నాయకులు కే.లక్ష్మణరావు,కే.గోపి,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జె.ధర్మరాజు,అమ్ముకేర్ ట్రస్ట్ నుండి ఆర్.భార్గవి,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుకు ఇరువైపులా పెరిగివున్న చెట్లు తొలగింపు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామంలో మంచి మనసున్న నాయకుడు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ సందర్భంగా కళ్లిపాలెం పంచాయితీలోటిడిపి నాయకుడు దాసరి వెంకటేశ్వరరావు (డి.వి.ఆర్) తన సొంత నిధులతో 50,000 ఖర్చు చేసి కళ్లపాలెం తిరుపతమ్మ గుడి వద్ద నుండి ఎస్టి కాలనీ వరకు రహదారిని నిర్మించారు. దీంతో ఎస్టీ కాలనీ వాసుల సమస్య తీర్చాడు. అలాగే కోన పాలెం గ్రామం నుండి ఆ గ్రామంలో ఉన్న ఎస్టీ కాలనీ వరకు రోడ్డుకి ఇరువైపులా చెట్లు పెరిగి ఆ దారి మూసుకుపోవటంతో 20వేల రూపాయల ఖర్చుతో బుధవారం ప్రొక్లిన్తో చెట్లు తొలగించారు. అయితే గ్రామంలో అభివృద్ధి చెందాలంటే గ్రామ సర్పంచ్ అధికారులు నిధులు వెచ్చించి అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.



వారు పట్టించుకో కపోవడంతో సహృదయంతో డి.వి ఆర్ తనవంతుగా గ్రామ అభివృద్ధికి సహకరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనకు అభినందనలు తెలిపారు.

# మృతుని కుటుంబానికి మట్టి ఖర్చులు అందజేత

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: మండలంలోని వరహాపురం గ్రామంలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన యల్లమాటి బాబురావు(60)మంగళవారం రాత్రి అన్నారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న గ్రేస్ ఫౌండేషన్ మృతుల కుటుంబానికి ఆసరాగా నిలిచే విధంగా తీసుకునే చర్యల్లో భాగంగా సంస్థ అధినేత డాక్టర్ ఖైతేపల్లి షాలెంరాజు ఆదేశాల మేరకు మృతుని కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చులు నిమిత్తం గ్రేస్ ఫౌండేషన్ ప్రతినిధులు 5వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. నియోజకవర్గ ప్రాంతంలో పేద కుటుంబాల వారు మరణిస్తే వారి మట్టి ఖర్చులు నిమిత్తం గ్రేస్ ఫౌండేషన్ ద్వారా రూ.5వేలు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం గత కొన్నేళ్లుగా జరుగుతూనే ఉంది.అందులో భాగంగా శనివారం గ్రేస్



ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు పచ్చి గళ్ళ అనిల్ మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు యల్లమాటి రాజు, గ్రామ సర్పంచ్ యల్లమాటి స్వాతి,సత్యానంద బాబు,రవి, ఆనం దరావు తదితరులు మృతుని కుటుంబానికి రూ.5వేలు అందించారు.

# వరి పంటను నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరిపంట నష్ట పోయిన వరి మాగాణీ రైతులను యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలని సిపిఐ బృందం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.భట్టిప్రోలు, అద్దేపల్లి గ్రామాలలో వర్షాల కారణంగా గత వారం రోజులుగా నీట మునిగి ఉన్న వరి పోలాలను బుధవారం సిపిఐ బృందం పరిశీలించి జరిగిన నష్టాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పి. నాగాంజనేయులు,బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు గొట్టుముక్కల బాలాజీలు మాట్లాడుతూ అధిక వర్షాల వలన మురుగు తాకిడి పంట భూములలో చేరి వారం రోజులుగా నిల్వ చేరి ఉండడంతో వరి పైరు కుళ్లి దుర్గంధం వెదజల్లుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.పంట సాగుకోసం ఇప్పటికే రూ.20వేలు పెట్టుబ



డులు పెట్టడం జరిగిందని దెబ్బతిన్న పైరును చూసి అన్నదాత కన్నీరు పెడుతున్నాడని ఆవేదన చెందారు. 30 వేల ఎకరాలకు పైగా వరిపంటకు అధికారులు ప్రాథమిక అంచనాలు తెలియజేస్తున్నాయని వారు చెప్పారు.ఈ కార్యక్ర మంలో వేమూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి బండారు శ్రీనివాసరావు,రైతులు బ్రహ్మ య్య,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పశువుల చావడి అగ్నికి ఆహుతి



బాపట్ల రూరల్, మేజర్ న్యూస్: బాపట్ల మండలం నందిరాజు తోట గ్రామం బాపట్ల కర్లపాలెం నేషనల్ హైవే రోడ్డు పక్కన మధ్యాహ్నం పశువుల చావడి అగ్ని ప్రమాదానికి గురైంది. స్థానిక ప్రజలు అప్రమత్తమై బాపట్ల ఫైర్ స్టేషన్ కి ఫోన్ చేయగా హుటాహుటిగా అగ్నిమాపక సిబ్బంది వెళ్లి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల మేరకు కర్రీ నాగేశ్వరరావు కి చెందిన పశువుల చావడి అగ్నికి ఆహుతి అయిందని ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారని ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని ప్రమాదానికి గల కారణాలు తెలియ రాలేదని అన్నారు. ఎల్ ఎఫ్ వసంతరావు, ఫైర్ మాన్ పుష్ప రాజు, భరత్ రెడ్డి, గోవర్ధన్ రావు ఫైర్ రిస్క్యూ టీంలో పాల్గొన్నారు అని చెప్పారు.

## విరాళాలు సేకరిస్తున్న విద్యార్థినిలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి,"మేము సైతం"అంటూ మండల కేంద్రమైన భట్టిప్రోలు నందలి తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం విరాళాల సేకరణ ప్రారంభించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందులూరి రామకోటేశ్వరరావు నేతృత్వంలో, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో పాఠశాలకు చెందిన బాలబాలికలు తమ వంతు విరాళాలు సేకరించి ప్రభుత్వానికి అందజేయాలని ఉద్దేశంతో డబ్బాలు చేతబట్టి ఇంటింటికి తిరిగి,ప్రతి ఇంటి వద్ద విషయాలను వివరించి సహాయాన్ని రాబట్టారు. విద్యార్థులను చూసి గ్రామస్తులు,గృహాల వద్దనున్న మహిళలు తమకు తోచిన విధంగా వరద బాధితులకు సహాయాన్ని డబ్బాలలో వేసి అందించారు.ఈ కార్యక్ర మంలో పఠాన్ సిద్ధిక,నబీన,కావ్య, జాస్మి న్,అంకిత తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా విస్తృత పర్యటన



(మొదటిపేజీ తరువాయి)

సందర్శించి మొక్కలు నాటి, కళాశాల ఆవరణలో నిర్మించిన ఇంకుడు గుంతను పరిశీలించారు. అనంతరం ఇంటర్మీడియట్ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. బాగా చదువుకొని మంచి భవిష్యత్ పొందాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, విద్యార్థులకు సూచించారు. ఈ ఆవరణంలో ఇంటర్మీడియట్, డిగ్రీ క్లాసులు జరుగుచున్నవని, అదనపు గదులు అవసరమని కళాశాల ప్రిన్సిపాల్, కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ కు సూచించారు.

**ప్రభుత్వ వైద్యశాల తనిఖీ..**

అనంతరం జిల్లా కలెక్టర్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. హాస్పిటల్‌లో మౌలిక సదుపాయాలు, ఓపి, ఐపి బ్లాకులు, ఎమర్జెన్సీ వార్డులతో పాటు పలు విభాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఏపీఎంఎస్ఐడిసి కల్పించే సదుపాయాలు, అలాగే వైద్య సిబ్బంది సంఖ్య తదితర వివరాలను సంబంధిత ఆసుపత్రి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అలాగే అక్కడ ఉన్న రోగులతో వైద్య సదుపాయాలపై, వైద్యులు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. వైద్య సేవలు అందించడంలో అనేక పిర్యాధులు వస్తున్నాయని, వైద్య సేవలు అందించడంలో అలసత్వం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టర్ వెంట మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రినాగ్, యర్రగొండపాలెం నియోజక వర్గ ఇన్చార్జి గూడూరి ఎరీక్షన్ బాబు, తహసీల్దార్ శాంతి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వరద విపత్తులో నష్టపోయిన వారిని కేంద్రం ఆదుకుంటుంది

(మొదటిపేజీ తరువాయి)



కుటుంబాలకు 63 బోట్ల ద్వారా భోజనం, మినరల్ వాటర్ బాటిల్స్, కేక్, బిస్కెట్లు తదితరమైనవి అందించామన్నారు. ఐదు రోజులపాటు వరద బాధితులకు వీటిని పంపిణీ చేశామన్నారు. ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు పలువురి ప్రాణాలను కాపాడారని తెలిపారు. వరద తగ్గడంతో యుద్ధప్రాతిపదికన రవాణా కొరకు రహదారుల పునరుద్ధరణ, విద్యుత్ సౌకర్యం, తాగునీటి సరఫరా పనులు చేపట్టామని కేంద్ర బృందానికి వివరించారు. వ్యవసాయ, ఉద్యానవన పంటలకు భారీగా నష్టం వాటిల్లిందని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. 32,771 మంది రైతులకు చెందిన 86,659 ఎకరాలలో వ్యవసాయ పంటలకు రూ.453 కోట్లు నష్టం వాటిల్లిందన్నారు. 8,468 మంది రైతులకు చెందిన 11,537 ఎకరాలలో ఉద్యాన పంటలకు రూ.129 కోట్లు నష్టం వాటిల్లిందన్నారు. 7,943 గృహాలు నీట మునిగాయని, రూ.952 కోట్లు నష్టం జరిగిందన్నారు. 202 కిలోమీటర్ల మేర పంచాయతీ రహదారులు దెబ్బతిన్నగా నష్టం విలువ రూ.96.23 కోట్లు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఆర్ అండ్ బి రహదారులు 191 కిలోమీటర్ల మేర దెబ్బతినగా రూ.382.54 కోట్లు నష్టం జరిగిందన్నారు. రెండు సబ్ స్టేషన్లు నీట మునిగి విద్యుత్ పరివర్తకాలు దెబ్బతినగా రూ.1.17కోట్లు నష్టం జరిగినట్లు గుర్తించామన్నారు. 10 పశువులు మృతి చెందాయన్నారు. 888 ఎకరాలలో ఆక్వా సాగు దెబ్బతినగా రూ.10.17 కోట్ల మేర నష్టం జరిగిందన్నారు. 25 పాఠశాలల భవనాలు దెబ్బతినగా రూ.3.83 కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. ప్రాథమికంగా సర్వే నిర్వహించి అంచనాలు రూపొందించామన్నారు. బాపట్ల జిల్లాలో జరిగిన నష్టాన్ని కేంద్ర ప్రభుత్వానికి నివేదించి ఆదుకునేలా సహకరించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో కేంద్ర బృందం అధికారులు ఢిల్లీకి చెందిన ఎంఓఎఫ్ కన్సల్టెంట్ కౌల్, ఢిల్లీకి చెందిన ఎం ఓ ఆర్ డి డిప్యూటీ సెక్రటరీ ప్రదీప్ కుమార్, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు గొట్టిపాటి లక్ష్మి రూ.10లక్షల సాయం

### ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసలు



విజయవాడ, మేజర్‌న్యూస్: దర్శి టిడిపి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి దాతృత్వం చాటుకున్నారు. బెజవాడ వరద బాధితులకు 10 లక్షల రూపాయల ఆర్థిక సహకారం అందించారు. ఇటీవల దర్శి ప్రజల నుండి స్వచ్ఛందంగా సేకరించిన విరాళాల మొత్తం 37 లక్షల 16 వేల 200 రూపాయల ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందించారు. అంతేకాక తన సొంత నిధుల నుండి 10 లక్షల రూపాయలను కలిపి మొత్తం 47 లక్షల రూపాయల 16 వేల 200 రూపాయల భారీ ఆర్థిక సాయాన్ని విజయవాడ వరద బాధితుల కొరకు సీఎం చంద్రబాబుకు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు లలిత్ సాగర్, మాజీ ఎమ్మెల్యే పాపారావు, చైర్మన్ పిచ్చయ్య, ఎంపీపీ యాదగిరి వాసు దర్శి పట్టణం టిడిపి అధ్యక్షులు.తాటికొండ శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, నెమలయ్య, శ్రీనివాసరావు, ఐటీడీపీ అంజిబాబు, టిడిపి నాయకులు శేఖర్ పంతులు, జూపల్లి కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## 56వ రోజు డొక్కా సీతమ్మ అన్నదానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలో డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రం నందు 56వ రోజు బుధవారం నిర్విరామంగా భోజన సదుపాయాన్ని కల్పించారు. ఈసందర్భంగా నిర్వాహకులు జనసేన ప్రచార కమిటీ కోఆర్డినేటర్ జడ బాల నాగేంద్ర యాదవ్ చేతుల మీదుగా పేదలకు, కూలీలకు భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా జడ బాల నాగేంద్ర మాట్లాడుతూ గత 56 రోజులుగా డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రం తరపున భోజన సదుపాయాన్ని కల్పిస్తున్నామని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో చేపడుతున్న అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మిత్రులు, శ్రేయోభిలాషులు, దాతల సహకారంతో నిర్విరామంగా డొక్కా సీతమ్మ పేరుతో అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ల రామకృష్ణ, కోటా సుధాకర్, పార్శ కోటయ్య, నున్న శంకర్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్‌లో భార్య డ్యూటీ చేస్తున్న భర్త డాక్టర్ భాషా

## పేషెంట్ల పట్ల మానవత్వం లేని డాక్టర్ బాషా నిర్వాకాలపై సూపరింటెండెంట్‌కు నీలం ఫిర్యాదు



ఒంగోలు, మేజర్‌న్యూస్: రిమ్స్ క్యాజువాలిటీ వార్డులో మధ్యాహ్నం డ్యూటీ నిర్వర్తించాల్సిన డాక్టర్ నజ్మా స్థానంలో విధులు నిర్వర్తిస్తున్న ఆమె భర్త డాక్టర్ బాషాపై సూపరిండెంట్ దుర్గాదేవికి దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఫిర్యాదు చేశారు. బుధవారం దళిత నేత నీలం నాగేంద్రరావు మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్యలతో కలసి రిమ్స్ సూపర్నెంట్ దుర్గాదేవితో ఆమె చాంబర్లో మాట్లాడారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ డాక్టర్లను ప్రజలు కనిపించే దేవుళ్ళుగా చూస్తారని, కానీ డాక్టర్ బాషా వైద్య వృత్తికే కళంకంగా మారారన్నారు. డాక్టర్ భాషాకు మానవత్వం గానీ, తన విధుల పట్ల అంకిత భావం గానీ లేదన్నారు. విధి నిర్వహణలో కనీసం డాక్టర్ అనుకునేందుకు గుర్తుగా నేమ్ బోర్డు ఉన్న తెల్ల కోటు గాని, కనీసం స్టెతస్కోప్ గాని వేసుకోవటం లేదన్నారు. డాక్టర్ ఎవరో మెడికో ఎవరో పేషంట్లకు అర్థం కాని పరిస్థితి రిమ్స్‌లో నెలకొందన్నారు. డాక్టర్ నజ్మా ప్రైవేటు వైద్యశాలలో పనిచేస్తుంటే ఆమె భర్త డాక్టర్ భాషా డాక్టర్ నజ్మా డ్యూటీ చేస్తున్నారని నాగేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కాపురం నుంచి వచ్చిన దమ్ము నరసింహ కుమార్ అనే ఎస్సీ యువకుడిని హాస్పిటల్లో అడ్మిట్ చేసుకోలేదని, తాము వెళ్లి ప్రశ్నించాకనే అడ్మిషన్ ఇచ్చారన్నారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ కేసుల్ని నీరుగార్చే మాఫియా ప్రభుత్వ హాస్పిటల్లపై ప్రభావం చూపుతోందని, ఈ నేపథ్యంలోనే ఎస్సీ ఎస్టీ కేసుల్లోని ఫిర్యాదుదారుల పట్ల ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రత్యేకించి రిమ్స్ లో వివక్ష నిర్లక్ష్యం కొనసాగుతున్నాయని నాగేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ నజ్మా డ్యూటీని ఆమె భర్త డాక్టర్ బాషా నిర్వహిస్తున్న విషయం తాను కూడా గుర్తించానని, డాక్టర్ భాషా, డాక్టర్ నజ్మాలపై చర్యలు తీసుకుంటామని రిమ్స్ సూపర్నెంట్ దుర్గాదేవి దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావుకు తెలిపారు.

## ఎయిడ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : మండలంలోని మద్దిరాలపాడు గ్రామనందు బుధవారం రోజున హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ, ప్రాజెక్టు డైరెక్టర్ బివి సాగర్ అధ్యక్షతన బాపట్ల, ప్రకాశం జిల్లాల హెచ్ఐవిఎయిడ్స్ నియంత్రణ సంస్థ తరుపున మద్దిరాలపాడు లోని శ్రీ సూర్య విద్యా నికేతన్ జూనియర్ కాలేజ్, హైస్కూల్లో 8 వారాలుగా చేపడుతున్న 'మీకు తెలుసా' ఐఈసి క్యాంపెయిన్ హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన కొరకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సూర్య విద్యానికేతన్ కాలేజ్ కరస్పాండెంట్ రామళ్ల వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పేర్కొన్నారు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ బివి సాగర్ మాట్లాడుతూ మీకు తెలుసా ఐఇసి అవగాహన కార్యక్రమాల్లో భాగంగా ఐదో వారము అంశమైన కండోమ్ వినియోగం సురక్షిత లైంగిక అలవాట్లు పై క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ కాటంరెడ్డి, లక్ష్మిరెడ్డి, ఔట్ రిచ్ వర్కర్లు మల్లేశ్వరి, కృష్ణవేణి, పిఈలు దివ్య, నాగలక్ష్మి కాలేజ్ ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బిసీ కులగణనపై ప్రభుత్వాలు మొండి వైఖరి వీడాలి : మిరియం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : బిసి కుల గణనపై కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. బిజెపి పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కుల గణన జరగాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు పది సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వంలో అధికారంలో ఉండగా కుల గణన పై స్పందించకుండా కాలయాపన చేయటం దారుణమని అన్నారు. కుల గణన జరిగితే బీసీలు ఆర్థికంగా సాంఘికంగా రాజకీయంగా ఎంతో అభివృద్ధి చెందుతారని అలాగే సట్ట సభలలో అన్ని బీసీ కులాల వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కుల గణన జరగాలని తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలే మాకు ఎన్నుముక చెబుతూ ఆచరణలో మొండి చెయ్యి చూపుతున్నారని శ్రీనివాసులు ఆవేదన వ్యక్తపరిచారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బీసీ సంఘాలు కుల సంఘాలు ఉద్యమానికి కార్యచరణ ప్రకటించబోతున్నాయని శ్రీనివాసులు తెలిపారు.

**NAME CHANGE**

I, BENDAPPUDI SAILAJA (Old Name), W/O. BENDAPUDI VENKATA RAMANA RAO, R/O. D.No.W.B.3-357, Vijaya Lakshmi Puram, Bapatla, Guntur – 522101, Andhra Pradesh. Changing my name from BENDAPPUDI SAILAJA (Old Name) to BENDAPUDI SAILAJA (New Name). Hence forth I am being called as BENDAPUDI SAILAJA for all purposes.

**NAME CHANGE**

I, BENDAPPUDI VENKATA RAMANA RAO (Old Name), S/O. MURALI KRISHNA PRASAD BENDAPUDI, R/O. D.No. W.B.3-357, Vijaya Lakshmi Puram, Bapatla, Guntur – 522101, Andhra Pradesh. Changing my name from BENDAPPUDI VENKATA RAMANA RAO (Old Name) to BENDAPUDI VENKATA RAMANA RAO (New Name). Henceforth I am being called as BENDAPUDI VENKATA RAMANA RAO for all purposes.

## వినాయకునికి ఎంపీ మాగుంట, దామచర్ల అనీష్ లక్ష్మి ప్రత్యేక పూజలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: హౌసింగ్ బోర్డు కాలనీలో తెలుగుదేశం పార్టీ నాయకులు అప్పాజీ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా పూజలు అందుకుంటున్న గణనాథుని వద్దకు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, దామచర్ల జనార్ధన్ కుమార్తె దామచర్ల అనిషా లక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారు కృప కటాక్షాలకు పాత్రులు కావాలని తద్వారా కాలనీవాసులు ఒంగోలు నగర ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అప్పాజీ, హౌసింగ్ బోర్డ్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఒంగోలు చంద్రుడు డాన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు నగర ప్రజలు పాల్గొని స్వామి వారి పూజలు నిర్వహించారు.

## వినాయక మండపాలను సందర్శించి పూజలు చేసిన అనిగాని శివప్రసాద్



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: వినాయక చవతి పురస్కరించుకుని మండల కేంద్రమైన నిజాంపట్నం లో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ బుధవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుని అనుగ్రహంతో మండల ప్రజలు అష్ట ఐశ్వర్యాలతో, భోగభాగ్యాలతో, పాడిపం టలతో ఉండాలని ఆయన కోరారు. ఆయన వెంట జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, టిడిపి సీనియర్ నాయకుడు మరియు మెరైన్ బోట్లు అసోసియేషన్ యూనియన్ ప్రెసిడెంట్ రామకృష్ణ, కేశన రామకృష్ణ ఉన్నారు. ఈ సందర్భంగా జల్సా బజార్లో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం నిర్వహణ వీరిని సత్కరించారు. అనంతరం నిజాంపట్నం టీడీపీ కార్యాలయాన్ని శివప్ర సాద్ సందర్శించి నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు. పాల్గొన్నారు.

## వినాయకుడి పూజా కార్యక్రమంలో టీడీపీ నాయకులు



కొల్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొల్లూరు లోని శ్రీ కాకతీయ కళ్యాణ మండపంవద్ద బుధవారం వినాయకుడి పూజా కార్యక్రమంలో పాల్గొని ఆ వినాయకుని ఆశీర్వాదాలు తీసుకున్న తెలుగు దేశం పార్టీ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత , మాజీమంత్రి తెనాలి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ , తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలి



మార్టూరు, మేజర్‌న్యూస్: జిల్లాలోనే దళిత గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలని అంతే కాక బడ్జెట్ వాచ్ బాపట్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో త్వరలో ప్రవేశ పెట్టనున్న బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ కంపోనెంట్ కింద వివిధ పథకాలకు నిధుల కేటాయింపుకు కృషి చేయాలని బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మను వివిధ ప్రజాసంఘాల నేతలు కలిసి విజ్ఞప్తి చేశారు. బాపట్ల జిల్లా ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన ప్రభుత్వ విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలని సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు మెస్ చార్జీలు పెంపుదల చేసి సౌకర్యాలు మెరుగుపరచాలని లేఖలో పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించే విధంగా నూతన గురుకుల పాఠశాలలు నిర్మించాలని, పీజీ విద్యార్థులకు స్కాలర్షిప్ లు మంజూరు చేయాలని కోరారు. గత ప్రభుత్వం రద్దు చేసిన దళితుల సంక్షేమ పథకాలను పునరుద్ధరించి అమలుకి వెంటనే చర్యలు చేపట్టాలని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణాల ప్రజలు సైతం అర్హులుగా మార్పులు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.సఫాయి కర్మచారి గిరిజనులు డీనోటిఫైడ్ ట్రైబ్స్ డిఎన్టిలకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆకాంక్షించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన పేద దళిత గిరిజనులకు ఇల్లు ఇళ్ల స్థలాలు కల్పించాలని, దళిత గిరిజన వార్డులకు స్మశాన స్థలాలు కేటాయింపులకు నిధులు విడుదల చేయాలని విషయాలతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బడ్జెట్ వాచ్ జిల్లా చైర్మన్ దేవరపల్లి డేవిడ్ రాజు, జిల్లా కన్వీనర్ దార్ల కోటేశ్వరరావు, ఏఎన్పిఏస్ నాయకులు చార్వాక, కమిటీ సభ్యులు పొందుగల ప్రసాద్, గుదే రాజారావు, బాపట్ల జిల్లా పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులు నలమాల తిరుపతిరావు, తిరుమల శెట్టి శ్రీనివాసరావు, డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్‌లు నూతలపాటి శ్రీలత, వి.భగవాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# మోపాడు చెరువు చేపల కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: చేపలు పట్టడం కోసం కొందరు వ్యక్తులు మోపాడు చెరువులోని నీటిని అక్రమంగా విడుదల చేసి దళితుల భూములను ధ్వంసం చేస్తున్నారని, ఎటువంటి అనుమతులు లేకుండా నీటిని విడుదల చేసిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ ప్రకాశం జిల్లా సమితి ఇరిగేషన్ ఎస్ ఇ కి వినతి పత్రం అందజేశారు. ప్రకాశం జిల్లా మోపాడు చెరువు లో చేపల కాంట్రాక్టర్ల దౌర్జన్యాలపై సిపిఐ ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఇరిగేషన్ ఎస్ఈకి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో అతి తక్కువ వర్షపాతం నమోదయ్యే ప్రాంతాలలో ఉన్న వర్షాధారిత చెరువు అయిన మోపాడు చెరువులో నీరు చేరటం అంతటా మాత్రమే అని పేర్కొన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులో తొమ్మిది అడుగుల మేర నీరు చేరిందన్నారు. అయితే చెరువులో చేపలు పట్టేందుకు చేపల కాంట్రాక్టర్లు నీటిని అక్రమంగా మొదటి తూము ద్వారా వదిలి, కంబాల దీన్నే మెయిన్ కెనాల్‌కు గండి కొట్టారన్నారు. లక్ష్మీ నరసింహ పురం వద్ద కెనాల్‌కు గడ్డి కొట్టి ఉత్తర వైపు కిలోమీటర్ వరకు ప్రొక్లైన్ తో కాలువ తీసి పొలాల వైపు నీళ్లు మళ్ళించారన్నారు. గ్రామానికి చెందిన ఎస్సి, మైనార్టీలకు చెందిన పొలాలలో నీరు నిలబడి, కోతకు గురయ్యాయి అన్నారు. ఇదేమని ప్రశ్నించే రైతులను అంతా డిపార్ట్మెంట్ వారే చేశారని, ఏదైనా అభ్యంతరాలు ఉంటే వారిని అడగాలని దౌర్జన్యం చేస్తున్నారన్నారు. వెంటనే అధికారులు స్పందించి నీటిని అక్రమంగా విడుదల చేసిన వారిపై చట్టా పరంగా చర్యలు తీసుకోవాలని, కెనాల్కు గండి కొట్టిన వారిని వెంటనే అరెస్టు చేయాలని కోరారు. దీంతో స్పందించిన ఇరిగేషన్ ఎస్ఈ మాట్లాడుతూ వెంటనే గండి కుడిచేందుకు చర్యలు తీసుకుంటామని, చెరువులో నీటిని నిలిపి, రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు కే. వెంకట్రావు, ఏపి. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె వీరారెడ్డి పాల్గొన్నారు.

## మార్కెట్ యాడ్ చైర్మన్ ఎస్సీ సామాజిక వర్గానికి అవకాశం కల్పించండి: బి.ఎస్.పి గుదే రాజారావు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ని మర్యాదపూర్వకంగా కలిసి బాపట్ల మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీలకు కేటాయించాలని బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మెమోరాండం ఇచ్చారు. గుదే రాజారావు మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గం లో దళితులు ఓట్లు 65 వేలకు పైగానే ఉన్నాయి అని గుర్తు చేస్తూ బాపట్ల నియోజకవర్గంలో మార్కెట్ యార్డ్ కమిటీ 1974 నుండి ఇప్పటి వరకు ఎస్సీ సామాజిక వర్గం నికి సంబంధించిన ఏ ఒక్కరూ కమిటీ చైర్మన్గా పదవి బాధ్యతలు నిర్వహించలేదు.గత ప్రభుత్వాలు ఎస్సీలకు తీరని అన్యాయం చేసింది కావున తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో అయినా ఎస్సీలకు న్యాయం చేస్తారని బాపట్ల మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీ లకు కేటాయించాలని కోరారు.

## వరద బాధితులకు రాయల్ స్కూల్ రూ.లక్ష 20వేలు విరాళం



మార్టూరు, మేజర్‌న్యూస్: విజయవాడ నగర ప్రజలకు వరద తీవ్ర విషాదం నింపిందని రాయల్ స్కూల్ సంస్థ సెక్రటరీ, కరస్పాండెంట్ పి.రవీంద్రబాబు అన్నారు. ఈ మేరకు బుధవారం రాయల్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు యాజమాన్యం వరదల కారణంగా ముంపునకు గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్న విజయవాడ ప్రజల అవసరాలు తీర్చేందుకు ముఖ్యమంత్రి వరద సహాయనిధికి రాయల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, యాజమాన్యం రూ.1,20,000లు డి.డి రూపంలో మార్టూరు ఎంపీడీవో జి.నితిన్‌కి వారి కార్యాలయంలో సంస్థ సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ పి.రవీంద్ర బాబు, సంస్థ ఇంచార్జి కే.మధుబాబు అందచేశారు. ఈ కార్యక్ర మంలో కార్యాలయ ఏఓ, సంస్థ ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ ఓ సి పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. పిట్టలవనిపాలెం మండలం మంతెనవారిపాలెం కు చెందిన మంతెన లక్ష్మీప్రసన్న హైదరాబాదులోని సింధు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న క్షతగాత్రురాలుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్ఓసి ను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశా లలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షి ంచడంతో పాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఉపయో గపడుతున్నాయి అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్య మంత్రి చంద్రబా బుకు,బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.



# వరద బాధితులకు తెలుగు తమ్ముళ్ల విరాళాలు

## మంత్రి నారా లోకేశ్‌కి చెక్కులు అందజేత

టంగుటూరు, మేజర్‌న్యూస్: విజయవాడ వరద బాధితులకు కొండపి నియోజకవర్గం పొన్నలూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ వంతుగా విరాళాలు అందజేశారు. బుధవారం నాడు వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దామచర్ల సత్య ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్‌ను కలిసి చెక్కులు అందజేశారు. పొన్నలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ తరపున రూ.5,80,000లు పైరెడ్డిపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ తరపున రూ.81వేలు, పసల వెంకట్రావు రూ.50వేలు, సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఎనికపాటి కృష్ణ రూ.50వేలు చెక్కులను అందజేశారు. చంద్రబాబు నాయుడు పడుతున్న కష్టానికి ఉడతా భక్తిగా తమ వంతు సాయం చేశామన్నారు. ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన నాయకులు, కార్యకర్తలను నారా లోకేష్ అభినందించారు. అనంతరం డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, దామచర్ల సత్య మాట్లాడుతూ సమాజ సేవ చేయడంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎప్పుడూ ముందుంటారని, మానవతా దృక్పథంతో ముందుకొచ్చి వరద బాధితులకు విరాళాలు ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు.



# వరద బాధితులకు డాక్టర్ ఆకుల నరేష్ లక్ష విరాళం

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌కు చెక్కును అందజేత

గిద్దలూరు, మేజర్‌న్యూస్: విజయవాడ వరద బాధితుల సహాయార్థం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్య కుమార్‌ని కలిసి నాగేశ్వర ఆయుర్వేదిక్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆకుల నాగేష్ (బిజెపి జిల్లా నాయకులు) లక్ష రూపాయల చెక్కు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిరసనగండ్ల శ్రీనివాసులు, గిద్దలూరు నియోజకవర్గం కన్వీనర్ మంచాల బ్రహ్మేశ్వర ప్రసాద్, కో కన్వీనర్ గుమ్మ రాముడు, రాచర్ల మండల బిజెపి నాయకులు పులి నారాయణ మొదలగు వారు పాల్గొన్నారు.

# వైయస్ షర్మిలని కలిసిన కైపు వెంకటకృష్ణారెడ్డి



దర్శి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలాని బుధవారం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణ రెడ్డి విజయవాడలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం దర్శి నియోజకవర్గంలోని పలు అంశాలపై, జిల్లాలోని యువత ఎదుర్కొంటున్న అంశాలపై షర్మిలాకు వివరించారు. ముఖ్యంగా దొనకొండలోని పారిశ్రామిక కేంద్రాన్ని ప్రారంభించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు. ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు షేక్ సైదా, సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ పాలపర్తి విజేష్ రాజ్, బొడ్డు సతీష్, ప్రముఖ న్యాయవాది గోరంట్ల కోటేశ్వరరావుతో పాటు కలసినట్లు ఆయన తెలిపారు.

# వరద ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు వరుసగా మూడో రోజు విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు.రాష్ట్ర పుర పాలక శాఖ మంత్రి పొంగూరి నారాయణ,కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి,నాయకులు అధికారులతో కలిసి విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి కాలనీలో బుధవారం బాధితులతో మాట్లాడారు. ఆ కాలనీలో 90 శాతం నీళ్లు బయటకు వెళ్లగొట్టడంతోపాటు అన్ని ఇళ్లకు నిత్యవసర వస్తువులు అందజేశారని బాధితులు తెలిపారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరించి నందున,ఇళ్లలోని మోటార్లను రిపేరు చేస్తే నీటి సమస్య తీరుతుందని మంత్రి దృష్టికి తెచ్చారు. రిపేర్ల కోసం ప్రత్యే కంగా సిబ్బంది రాత్రింబవళ్లు పని చేస్తున్నారని, అప్పటి వరకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న సురక్షిత నీటిని వాడుకోవాలని మంత్రి సూచించారు. వరదల దృష్ట్యా వైరల్ ఫీవర్స్ ఎక్కువయ్యే అవకాశం ఉన్నందున, మందులు ఇతర వస్తువులతో కూడిన కిట్లను వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తుండగా నేతలు వాటిని పరిశీలించారు. మందులు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉంచుకొని వైద్యసేవలు అందించాలని సిబ్బందిని మంత్రి ఆదేశించారు. మంత్రి మీడియాతో మాట్లాడుతూ నీళ్ల బయటకు వెళ్ళగొట్టే ప్రక్రియ సాయంత్రానికి పూర్తవుతుందని, గురువారం బురద తొలగించి శానిటేషన్



కార్యక్రమాలు పూర్తి చేస్తామని చెప్పారు. మొత్తం 32 డివిజన్లకు 28 డివిజన్లలో పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చాయని, మిగిలిన 4 డివిజన్లలోనూ ఒకట్రెండు రోజుల్లో సహాయక చర్యలన్నీ పూర్తవుతాయని చెప్పారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు సూచనతో కందుకూరు ప్రాంతానికి చెందిన పలువురు టిడిపి నేతలు సహాయ కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారు. బాధితుల కోసం ఎమ్మెల్యే చేతుల మీదుగా విరాళాలు అందజేస్తున్నారు.



# నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వండి

## జిల్లా కలెక్టర్‌కు మైనార్టీ పరిరక్షణ సమితి వినతి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాల్లోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో దోర్నాల విచ్చేసిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకు పెద్ద దోర్నాల మైనారిటీ పరిరక్షణ సమితి అధ్యక్షులు పూల బాబు ఆధ్వర్యంలో మండలంలో మైనారిటీలు అనేక మంది నిరుపేదలు ఉన్నారన్నారు. వారికి నివసించడానికి కనీసం నివాస స్థలాలు కూడా లేవని కూలీ నాలి ద్వారా జీవనం సాగిస్తున్నారన్నారు. దాదాపు మూడు వందల ఇరవై మందికి ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పరిరక్షణ సంఘం అధ్యక్షులు పూల బాబు, మైనారిటీ పరిరక్షణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆలయాల నిర్మాణానికి సహకరించండి

## ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజక వర్గంలోని పలుచోట్ల ఆలయాల నిర్మాణాలకు సహకారం అందించాలని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం విజ్ఞప్తి చేశారు. విజయవాడలో మంత్రి రామనారాయణ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో ఎమ్మెల్యే కలిసి నియోజకవర్గంలోని పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఉలవపాడు మండలం చాకిచర్ల, వలేటివారిపాలెం మండలం శామీరపాలెం(కూనిపాలెం) గ్రామాల్లో రామాలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటి స్థానంలో కొత్త నిర్మాణాల కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. నిర్మాణానికి తమవంతుగా కొంత మొత్తాన్ని భరించేందుకు గ్రామస్తులు సిద్ధంగా ఉన్నారని, మిగిలిన మొత్తం టిటిడి నుంచి మంజూరు చేయించాలని ఆయన కోరారు. అలాగే వలేటివారిపాలెం మండలం బొంతవారిపాలెం గ్రామంలో నూతన రామాలయ నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. మంత్రి సానుకూలంగా స్పందించి నిధుల మంజూరుకు హామీ ఇవ్వడంతో ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

# నిమజ్జనానికి తరలిన విఘ్నేషుడు







తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో మెయిన్ బజార్‌లో వినాయక చవితి సందర్భంగా ఆర్యవైశ్య యూత్, యాదవ యూత్, గణేష్ రెడ్డి యూత్, పోలేబోయిన బజార్ ల ఆధ్వర్యంలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేశారు. అయిదు రోజులపాటు భక్తులు అంగరంగ వైభవంగా పూజలు నిర్వహిం చారు. ఐదవ రోజు సాయంత్రం స్థానిక బొడిచర్ల వద్ద ఉన్న గుల్లకమ్మలో నిమజ్జనానికి బయలుదేరాయి. ఈ సందర్భంగా ఆర్యవైశ్య గణేష్ విగ్రహం వద్ద తర్లుపాడు ఎస్ఐ రాజ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆర్యవైశ్య సంఘం పెద్దలు పోలేపల్లి జనార్ధన్, గాధంశెట్టి గిరి, కశెట్టి జగన్, దోగిపర్తి మల్లిఖార్జున ఎస్ఐను సాలువాతో సత్కరించారు, అన్ని విగ్రహాల వద్ద లడ్డు వేలం పాటలు ఘనంగా నిర్వహించారు. ఐదు రోజులపాటు అన్ని యూత్‌ల వారు అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజ్ కుమార్ ఈ ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందుగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అన్ని యూత్ సంఘ నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా బొజ్జగణపయ్యల నిమజ్జన మహోత్సవాలు



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వినాయకచవితి పండుగ సందర్భంగా మండలంలో పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలకు 5వరోజు బుధవారం బొజ్జ గణపయ్యల నిమజ్జన మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండలంలోని శీలంవారిపల్లె, కోవిలంపాడు, వి.బైలు, సి.ఎస్.పురం, వి.ఆర్.నగర్, పెదరాజుపాలెం తదితర ప్రాంతాల్లో మండపాల్లో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహాలకు బుధవారం ఉదయం ప్రత్యేక పూజలుచేసి నైవేద్యాలు సమర్పించి హారతులు ఇచ్చారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లమీద గణేష్ విగ్రహాలను నెలకొల్పి పూజలుచేసి మేళతాళాలు, బాణసంచా పేలుళ్ళ మధ్య నిమజ్జన మహోత్సవానికి ఆయా గ్రామాల సమీపంలోని చెరువులు కుంటల వద్దకు బయలుదేరి వెళ్లారు. గణేష్ నిమజ్జన మహోత్సవాల సందర్భంగా ఆయా గణేష్ విగ్రహాల వద్ద యువకులు మహిళలు ఆయా గ్రామాల ప్రజలు రంగులు చల్లుకుంటూ కేరింతలు ఆనందోత్సాహాలతో నిమజ్జనానికి వెళ్లారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఆయా విగ్రహాలవద్ద గణేష్ లడ్డు,కలశం వేలంపాటలు నిర్వహించారు. గణేష్ నిమజ్జన మహోత్సవాల సందర్భంగా ఆయా గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొన్నది.



## పంట వేసే ముందు విత్తన శుద్ధి అవసరం

టంగుటూరు, మేజర్‌న్యూస్: పంట వేసే ముందు విత్తన శుద్ధి అవసరమని ప్రకృతి వ్యవసాయ ఐసిఆర్‌పి సుజాత పేర్కొన్నారు. మండలంలోని కందులూరు గ్రామంలో బుధవారం రైతు సాధికారిక సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నాచురల్ పార్మింగ్ ప్రకృతి వ్యవసాయ విభాగం వారి ఆధ్వర్యంలో ఉప్పలపాటి రామరాజు, ఉప్పలపాటి సుబ్బరాజు, రామ్ శెట్టి దాసయ్య సామూహికంగా వరి విత్తనాలకు బీజామృతంతో విత్తన శుద్ధి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ ఐసిఆర్‌పి సుజాత మాట్లాడుతూ అన్ని రకాల విత్తనాలకు విత్తన శుద్ధి అవసరమని, విత్తన శుద్ధి చేసుకోవడం వల్ల భూమి నుంచి, విత్తనం నుంచి సంక్రమించి తెగుళ్లను అరికట్టవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్‌పిలు హరిత జ్యోత్స్న, శృతి త్రివేణి, రైతులు పాల్గొన్నారు.



## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

దొనకొండ, మేజర్‌న్యూస్: ఆరోగ్యంగా ఉండాలి అంటే పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ సుభాషిణి అన్నారు. మండలంలోని ఇండ్లచెరువు అంగన్వాడి కేంద్రాలలో బుధవారం పౌష్టికాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు చిన్నారులకు పౌష్టికాహారం ఎంతో ముఖ్యం అన్నారు. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవడంతో పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పౌష్టికాహారం లోపిస్తే పలు రకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రమాదేవి, శ్యామలాదేవి, సుబ్బమ్మ, ఆశావర్కర్లు, శివమ్మ, షాలేమి తదితరులు పాల్గొన్నారు.

## జివో 85కి వ్యతిరేకంగా వైద్యులు దశల వారీ ఆందోళన

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు జివో నెంబర్. 85కి వ్యతిరేకంగా తమ ఆందోళనను, నిరసనను వ్యక్తం చేస్తూ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రైమరీ హెల్త్ సెంటర్స్ డాక్టర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు ప్రకాశం జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు అందరూ నల్ల బ్యాడ్జిలు ధరించి విధులు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాహుల్, జనరల్ సెక్రటరీ డాక్టర్ ఖాదర్ మస్తాన్ బీలు మాట్లాడుతూ జివో నెంబర్ 85 ద్వారా, గిరిజన ప్రాంతాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో తాము అందించిన సర్వీసుకు



విలువ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలా అకస్మాత్తుగా జీవోను మార్చి సర్వీస్ కోటాను 30 శాతం నుండి 15 శాతం తగ్గించడం అన్యాయం అని, తమ వృత్తి ప్రగతికి ఇది తీవ్రంగా విఘాతం కలుగజేస్తోందని అన్నారు. కోవిడ్-19 సమయంలో తమ జీవితాలను, తమ కుటుంబ సభ్యుల జీవితాలను ప్రమాదంలో, పణంగా పెట్టి సేవలు అందించినప్పటికీ, ఇప్పుడు జీవో నెంబర్ 85 ద్వారా పీజీ అవకాశాలు తగ్గించడం అన్యాయమని, ఇది ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోని నిరుపేద ప్రజలకు నష్టం అన్నారు.

## తప్పుడు రాతలు రాస్తే ఊరుకోం

చీరాల, మేజర్‌న్యూస్: నైతిక విలువలు లేని ఓ విపక్ష పత్రికకు సిగ్గుండాలి డబ్బు కొట్టు బదిలీపట్టు ఎక్కడ? ఎవరు తీసుకున్నారు? పెన్ను పేపర్ ఉంటే ఏది రాస్తే అది నిజం అవుతుందా అని అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు మాట్లాడుతూ తప్పుడు రాతలు విష ప్రచారం అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని మండిపడ్డారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే కొండయ్యకు మంచి పేరు వస్తుందనే ఈర్షతో తప్పుడు కథనాలు రాస్తున్న సాక్షి పేపర్ పై డిపార్మేషన్ కేసు ఫైల్ చేస్తామన్నారు. గడిచిన మూడు సంవత్సరాలు చీరాలలో అనునిత్యం ప్రజలతో మమేకమవుతు చీరాలను డెవలప్మెంట్ చేయాలని సంకల్పంతో అహర్నిశలు పనిచేస్తూ మంచి మనిషి పై తప్పుడు రాతలు రాస్తే సహించేది లేదన్నారు. పంచాయతీ వ్యవస్థను దుర్వినియోగం చేసింది గత వైసిపి ప్రభుత్వం అని అన్నారు. మూతబడిన చెక్ పోస్టును పునం ప్రారంభించి పంచాయతీకి అనుసంధానం చేస్తే వీటి పైన



కూడా దుష్ప్రచారం చేయటం సిగ్గుచేటు అన్నారు. పంచాయతీ కార్యదర్శి, విఆర్ఓ పోస్టులకు 20 లక్షలు తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కౌతరపు జనార్ధన్, గంజి పురుషోత్తం, చంద్రమౌళి, గజవల్లి శ్రీనివాసరావు, డేటా నాగేశ్వరరావు, గూడూరు శివరాం ప్రసాద్,జంగిలి రాముడు, గుమ్మడి యేసు రత్నం, బందు గురవయ్య, పిక్కి నారాయణ, ఉల్లిపాయల సుబ్బయ్య, సత్యానందం, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



## పారిశ్రామికవేత్త సూర్య ప్రకాశరావును సత్కరించిన వాసవి క్లబ్ ప్రతినిధులు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ కోశాధికారి, పారిశ్రామికవేత్త శిద్దా సూర్య ప్రకాష్ రావు జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా ఒంగోలులోని ఆయన గృహంలో బుధవారం సంతనూతలపాడు వాసవి క్లబ్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సాలువతో సత్కరించారు. వాసవి క్లబ్బు జిల్లా ప్రతినిధులు వేమూరి. నాగేంద్ర ప్రసాద్ రావు, జి.ఎల్. ప్రసాదరావు, వాసవి క్లబ్ సంతనూతలపాడు శాఖ అధ్యక్షులు వేమూరి. వెంకట శేషారావు, సెక్రెటరీ చలువాది రాము, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు జి.బద్రీనారాయణ, జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి చక్కా సుబ్బరాయుడు, తదితరులు పారిశ్రామికవేత్త శిద్దా సూర్యప్రకాశ రావును కలసి సత్కరించిన వారిలో ఉన్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో పోషన్ మహా వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషన్ మహా కార్యక్రమం బుధవారం మండలంలోని నల్లమడుగుల అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపరవైజర్ కృపవరం బాలింతలు గర్భవతులతో సమావేశం నిర్వహించి ప్రతిఒక్కరు విలువైన పోషకపదార్థాలు కలిగిన వాటిని తీసుకోవాలని ముఖ్యంగా కాయగూరలు, ఆకుకూరలు, కోడిగుడ్లు, పాలు, చిరుధాన్యాలు, పప్పులు తీసుకుంటే ఆరోగ్యవంతంగా శక్తివంతంగా ఉంటారని అంతేకాకుండా రక్తహీనత లేకుండా ఉండవచ్చని తప్పనిసరిగా పోషకపదార్థాలు కలిగిన వస్తువులనే ఆహారంగా తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చౌదరి బాబు ఇంట్లో చోరీ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడు గ్రామంలోని కొత్తూరు కాలనీలో నివాసం ఉంటున్న రిటైర్ ఉద్యోగి చౌదరి బాబు ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ జరిగిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల మేరకు గుర్తుతెలియని దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో బీరువా పగలగొట్టి అందులోని 3 సవర్ల బంగారంతోపాటు 20 వేల నగదు చోరీ జరిగినట్లు ఫిర్యాదు దారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ అంకమ్మ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం పోటీలు

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ ఏ2047 అంశంపై అద్దంకి మండల ప్రభుత్వ పాఠశాల ల స్థాయిలో వ్యాసరచన మరియు వక్తృత్వం పోటీలను స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమం మండల విద్యాశాఖాధికారి భూదాటి సుధాకరరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.వ్యాసరచన పోటీలలో తిమ్మాయపాలెం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి ఎ. తన్మయి ప్రథమ స్థానంలోనూ, ద్వితీయ స్థానంలో డా:బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థి టి.ఖ్యాతి, తృతీయ స్థానంలో శ్రీ ప్రకాశం గవర్నమెంట్ బాలికోన్నతపాఠశాల విద్యార్థి కె.షణ్ముఖప్రియ, వకృత్వ పోటీలో ప్రథమ స్థానంలో డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థి వి.లక్ష్మి, ద్వితీయ స్థానంలో శ్రీ ప్రకాశం గవర్నమెంట్ హైస్కూలు కె.షణ్ముఖప్రియ, తృతీయ స్థానంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎ. సాయిసూర్యతేజ విజయం సాధించారు. న్యాయ నిర్ణేతలుగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రంగిశెట్టి శ్రీనివాసరావు,మిట్టా కామేశ్వర శర్మ వ్యవహరించారు. ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులను మండల విద్యాశాఖాధికారి బుదాటి సుధాకరరావు అభినందించారు.



## ఎంఈఓకు చెక్కును అందజేసిన సుబ్బారెడ్డి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల విద్యాశాఖ కార్యా లయంలో రిటైర్డ్ టీచర్ కె.సుబ్బారెడ్డి మండల విద్యా శాఖాధికారి పి.వి.రమణయ్యకు 30 వేల రూపాయల చెక్కును బుధవారం అందించారు. విజయవాడలో జరిగిన వరద నష్టానికి తన వంతు సహాయంగా సీఎం రిలీఫ్ ఫండ్‌కు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ ఆయనకు ధన్యవాదాలు తెలిపింది.

## వినాయక నిమజ్జనం ఘాట్ పరిశీలన



పామూరు, మేజర్‌న్యూస్: వినాయక చవితి పండుగ సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను బుధవారం రాత్రి వినాయక నిమజ్జనం చేస్తున్న సందర్భంగా పట్టణంలోని పామూరు చెరువు నిమజ్జనం ఘాటును టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు, లక్ష్మి నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పంచాయతీ కార్యదర్శి వి.బ్రహ్మానందరెడ్డి, పట్టణ ఒకటవ ప్రాదేశిక మాజీ ఎంపీటీసీ సభ్యులు యిర్రి కోటిరెడ్డి, పత్తు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



## వినాయక లడ్డు రూ.71వేలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా శర్మ వీధి జువ్విళ్ళ బావి వినాయక స్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డును కమిటీ సభ్యులు వేలంపాట నిర్వహించారు. వేలం పాటలు గిద్దలూరు పట్టణంలోని రికార్డు స్థాయిలో పలుకూరి ఆదినారాయణ రూ.71వేలు గణపతి లడ్డును కైవసం చేసుకున్నారు.



## రూరల్ సీఐ రామకోటేశ్వరరావును కలసిన బీజేపీ నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణ పోలీస్ స్టేషన్‌లో రూరల్ సీఐ జె.రామకోటేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, పట్టణ జనరల్ సెక్రటరీ మునగనూరి రామకృష్ణ, అసెంబ్లీ ఎస్సీ మోర్చ ఇంఛార్జి బండారి జయ ప్రసాద్, జిల్లా ఓబిసి మోర్చ కార్యవర్గ సభ్యులు వీర చక్రం పాల్గొనడం జరిగింది.

# తపాల సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతంలోని ప్రజల సౌకర్యార్థము ఏర్పాటు చేసిన పోస్టఆఫీస్‌లలోని సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాల్సిందిగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు చేస్తున్న సేవలను గుర్తించి, ప్రశంసించిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మార్కాపురం రామ్ భూపాల్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గిద్దలూరు ప్రధాన తపాలా కార్యాలయంలో జరిగిన కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 'డాక్ చౌపాల్' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రామ్‌భూపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని ప్రజల సౌకర్యార్థం తపాలాశాఖవారు అనేక పొదుపు పథకాలు, బ్యాంకులకు ధీటుగా, అనేక ఇతర పథకాల ద్వారా ఆకర్షణీయమైన వడ్డీలతో ప్రజలకు అనేక సేవలు అందించటం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. పోస్ట్ ఆఫీస్‌లోని పథకాలను గ్రామీణ, పట్టణ ప్రజలు



వినియోగించుకోవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు సర్కిల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ టి.శ్రీనివాసులు, గిద్దలూరు బజార్ పోస్ట్ మాస్టర్ జి.శ్రీనివాసరావు, గిద్దలూరు, గిద్దలూరు ప్రధాన పోస్ట్ ఆఫీస్ ఇన్చార్జి పోస్ట్ మాస్టర్ అల్లం రవి, గిద్దలూరు, రాచర్ల, ముండ్లపాడు సబ్ ఆఫీస్ పరిధిలోని గ్రామీణ ప్రాంత పోస్టల్ ఉద్యోగులు, పోస్టల్ ఏజెంట్లు, ప్రజలు పాల్గొన్నారు.

# రజక కాలనీకి నీరు ఇప్పించండి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో గల రైల్వే గేట్ వద్ద గల రజక కాలనీలో 10రోజులుగా నీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఎలక్షన్‌కి ముందు రజక కాలనీ ప్రజలు నీటి కోసం ఎంపీడీఓ కార్యాలయంలో ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. అప్పటి ఇంచార్జీ ఎంపీడీఓ బుర్రి వెంకటేశ్వర్లు అర్జీ స్వీకరించి నీటి సమస్య కోసం కొత్త బోరు వేయాల్సిందిగా పంచాయతీ కార్యదర్శికి సిఫారస్సు చేయగా పంచాయితీ కార్యదర్శి నూతన బోరు వేసి కొత్త మోటారు బిగించగా మూడు నెలలు ముచ్చటగానే కొత్త మోటార్ కాలిపోయిందని పక్కనే ఉన్న రైతు పొలంలో ఉన్న బోరు తో కొన్నిరోజులు పని జరిపి పబ్బం గడిపారు, ఇప్పుడు రైతు సేద్యం చేస్తుండడంతో నీరు ఆగిపోయాయి. కాలనీ వాసులకోసం వేసిన బోరు మోటార్‌లో కొత్త మోటార్ ఎలా కాలిపోయిందని అసలు కొత్త మోటార్ బిగించకుండా పాత బోరు వేసి పని జరిపారని



బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో రజక కాలనీ ప్రజలు సీనియర్ అసిస్టెంట్ బుర్రి వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. మా కాలనీ కోసం వేసిన బోరులో కొత్త మోటార్ బిగించి రజక కాలనీ వరకే ఆ బోరు నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సూపరడెంట్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగరాజుకు ఫోన్ చేసి రజక కాలనీ వాసులకు నీరు సత్వరమే వచ్చేలా మోటార్ ఏర్పాటు చెయ్యాలని చెప్పారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు రామన మహాలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ రామచంద్రరావు బుధవారం తెలిపారు. ఈ సమావేశానికి జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు తప్పకుండా హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు శాఖల వారీగా పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలన్నారు. సమావేశానికి గైర్హాజరైన అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



## గణపతి నిమజ్జనంలో బీజేపీ నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నల్లబండ బజార్‌లో గణపతి నిమజ్జనం పట్టణ మైనార్టీ అధ్యక్షులు నజీర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అసిసెట్టి ఉదయ్ శంకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, కృష్ణ స్టూడియో కృష్ణ పాల్గొనడం జరిగింది. లడ్డు వేలంపాటలో షరీఫ్, నజీర్ 33800 వేలం పాటలో సొంతం చేసుకోవడం జరిగింది.



## హ్యూమన్ కేర్ హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ జిల్లా సెక్రటరీగా డా.గుమ్మ జాషువా

గిద్దలూరు, మేజర్‌న్యూస్: డాక్టర్ గుమ్మ జాషువా హ్యూమన్ కేర్ హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ ప్రకాశం జిల్లా సెక్రటరీగా ఎంపికయ్యారు. ఒంగోలులో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ కేర్ హ్యూమన్ ప్రైటెక్షన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ.జోసెఫ్, ఉమెన్స్ వింగ్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ.అమాలోపావార్ రాణి, హైకోర్టు అడవేకేట్ డాక్టర్ మురళి రామానుజ దశన్ తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్, ఎం.సామ్యూల్ శేఖర్, ఆంధ్ర సెక్రెటరీ డాక్టర్ కె. సామ్రాట్, ప్రకాశం జిల్లా పిఆర్ఓ రాజేష్ పాల్గొన్నారు. వీరి చేతుల మీద పురస్కారాన్ని అందుకోవటం జరిగింది.

# మున్సిపల్ కార్మికుల నిరసన

చీమకుర్తి, మేజర్‌న్యూస్: విజయవాడలో వరదబాదితుల సేవల కోసం వెళ్లి సమయానికి ఆహారం అందక అనారోగ్యంతో బాధితులుగా మారుతున్న మునిసిపల్ కార్మికులను వెంటనే ఇంటికి పంపాలని, కార్మిలందరికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరరమైన మందులు సరఫరా చేయాలని, వరదముప్పులో చిక్కుకున్నవారికి పనికి రాలేదని నోటీసులివ్వడం మాని వారి కుటుంబాలకు తక్షణం సహాయం చేయాలని కోరుతూ బుధవారం చీమకుర్తి మునిసిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి కమిషనర్ ఈశ్వర రాజుకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయు)చీమకుర్తి పట్టణ అధ్యక్షురాలు పి.పద్మ, పట్టణ నాయకులు, సభ్యులు గోవిందు, ఎలీష, చెన్నమ్మ, కోటేశ్వరి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజల్లో అవగాహన కల్పించేందుకే పౌష్టికాహార మాసోత్సవాలు

అద్దంకి , మేజర్ న్యూస్: ప్రజల్లో అవగాహన కల్పించేందుకే పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అంగన్వాడి సూపర్వైజర్ ఇందిరమ్మ అన్నారు. మండలంలోని కలవకూరు సెక్టారు పరిధిలో శింగరకొండ పాలెం అంగన్ వాడి సెంటరు నందు గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులుకు రక్తహీనత పై అవగాహన కార్యక్రమం బుధవారం జరిగింది. రక్త హీనత వలన కలిగే నష్టాలు, రక్త హీనత రాకుండా తీసుకోవలసి ఆహారం గురించి తెలియజెప్పారు. చిరుధాన్యాలు, ఆకు కూరలు,ఎక్కువగా తీసుకోవాలని, రాగులు, బెల్లం, ఐరన్ ఎక్కువగా వాడాలని, ప్రతిరోజు అంగన్ వాడీలో ఇచ్చే పాలు, గుడ్లు, బాలసంజీవని కిట్టు,గర్భవతులు, బాలింతలు ఉపయోగించుకోవాలని సూచించారు. పిల్లలకు బాలామృతం, గుడ్లు, పాలు వంటి వాటి వలన సంపూర్ణ పోషకాహారం లభిస్తుందన్నారు. అంగన్ వాడి సూపర్ వైజర్ బి. ఇందిరమ్మ, ఏ ఎన్ ఎం ఏసుమ్మ, పద్మ, అంగన్ వాడి కార్యకర్తలు వై.నాగమణి, పి. అల్లూరమ్మ, జి. విశాలక్ష్మి,



ఏ వి. రమణ. అచ్చమ్మ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: 33/11కెవి సబ్ స్టేషన్ పి.నాయుడుపాలెం నందు న్యూ బూ ఇరిక్షన్ వర్క్ జరుగును. ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు చీమకుర్తి మండల పరిధిలో పి.నాయుడు పాలెం, పియం పాలెం, బండ్లమూడి, మంచికలపాడు, చీమలమర్రి, టి.గుడిపాడు గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని చీమకుర్తి సహాయక ఇంజనీర్ ఏపీసీపీడీసీల్ ఒక ప్రకటనలో తెలిపారు.



## అంతర్ జిల్లా టెన్నీకాయిట్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

చీరాల, మేజర్‌న్యూస్: ఈనెల 14న శ్రీకాకుళం జిల్లాలో 6 జరిగే అంతర్ జిల్లా సబ్ జూనియర్స్ టెన్నికాయిట్ పోటీలకు బాపట్ల జిల్లా నుండి నలుగురు బాలికలు ఎంపికయ్యారు. బుధవారం చీరాల పెరీర ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు జరిగిన పోటీలల్లో నలుగురు బాలికలు ఎంపిక అయినట్టు బాపట్ల జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షులు డా.తాడివలస దేవరాజు, జిల్లా కార్యదర్శి అనపర్తి అలేఖ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెరీర స్కూల్ ప్రిన్సిపాల్ సుప్రసన్న, వైస్ ప్రిన్సిపాల్ జయలక్ష్మి, వివిధ పాఠశాలల వ్యాయామం ఉపాధ్యాయలు, పిల్లలు పాల్గొన్నారు. టెన్నికయిట్ క్రీడాకారులు కె.సూక్షిణి, ఎన్.అలేఖ్య, వెంకటసాత్విక, స్పందన, అక్షర బాపట్ల జిల్లా తరుపున ఎంపిక అయ్యారు.

### 15వ తేదీ లోపు ఈ పంట నమోదు చేయించుకోవాలి

అద్దంకి, మేజర్ న్యూస్: పంటలు సాగు చేసిన రైతులు ఈ నెల15 వ తేదీ లోపు ఈ పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు.మండలంలోని కుంకుపాడు లో ఈ పంట నమోదు బుధవారం పరిశీలించారు. ఈ పంట నమోదు చేయించుకునే వారికి మాత్రమే ఫసల్ భీమా వర్తిస్తుందని తెలిపారు.గిట్టుబాటు ధర,పంటల భీమా,ఇన్ పుట్ సబ్సిడీ,సున్నా వడ్డీ పథకాలు వంటివి ఈ పంట నమోదు తోనే సాధ్యమని అన్నారు.




## విద్యార్థులకు రక్త పరీక్షలు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురవుతారని ముందు జాగ్రత్తగా చర్యగా మండలంలోని చెన్నారెడ్డిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు హెచ్‌బి పరీక్షలు మండల ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీని వాసులు, ఉపాధ్యాయులు కోటి మోహన్, ఏఎన్ఎంలు, హెప్సిబా, సుమ, మల్లేశ్వరి, స్రవంతి, అనురాధ పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడిలో గణనాథుడు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలో పెద్ద దోర్నాలలో వినాయక శరన్నవరాత్రి ఉత్సవాలులో భాగంగా పెద్ద దోర్నాల సుందరయ్య కాలనీలో కమిటీ సభ్యులు నెలకొల్పిన గణేష్ వద్ద ప్రత్యేక పూజలు చేసి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సురవరం గడ్డి వీరారెడ్డి మాట్లాడుతూ వినాయకుడు ప్రథమ పూజ్యుడు. ప్రమథ గణాలకు అధిపతి. విఘ్నాలను పోగొట్టే విశిష్ట దైవం. ఆయన్ను ఆరాధించేవారికి కొండంత అండ. అందుకే దేశవ్యాప్తంగా వినాయక నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తారు. పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఇంట్లో గణపయ్యను కొలువుదీర్చి శక్తిమేరకు పత్రం, పుష్పం, ఫలం సమర్పిస్తారు. అలాంటి గజముఖు మహావిద్యాగణపతిగా పూజలందుకుంటున్నాడు. అంతేకాదు ఆలయమండపం చుట్టూ వినాయకుడిని సిద్ధిబుద్ధి సమేతంగా, సంతాన గణపతిగా, జ్ఞానమూర్తిగా ఇలా వివిధ రూపాలలో భక్తులకు దర్శనాలు ఇస్తారన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు అన్నారు. కమిటీ అధ్యక్షుడు మీనిగ విజయ్ మాట్లాడుతూ అన్నదానంలో పాల్గొన్న మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. గణేశ్వరుడు 5 రోజులుగా పూజలు నిర్వహించి. బుధవారం



పురవీధుల్లో ఊరేగింపుగా ఊరేగించి గణేశుని నిమగ్నం చేయుటకు శ్రీశైలం బయలుదేరి వెళ్లారు. లడ్డు పాట కోనంగి చిన్నసుబ్బయ్య రూ.18వేలు పాడి సొంతం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మీనిగా చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, మంత్రు నాయక్, కాశీ నాయక్, బాలు నాయక్, పాశం అజయ్, చిట్యాల లక్ష్మిరెడ్డి, ముడుగుల గోవింద్ రెడ్డి, గోన గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి తరలి వెళ్ళిన గణనాథులు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో పోలేరమ్మ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఐదు రోజులు పూజలు ముగించుకొని గులాములు చల్లుకుంటే డీజే సౌండ్‌తో పురవీధుల గుండా ఊరేగించుకుని నిమజ్జనానికి తరలి వెళ్లారు. అలాగే గ్రామంలో పడమర బజార్లో ఉన్న వినాయక విగ్రహాన్ని పూజలు ముగించుకొని నిమజ్జనానికి తరలి వెళ్లారు.






## పొదిలి సీఐ, ఎస్సై, మున్సిపల్ కమిషనర్ లను కలిసి హబీబుల్లా బేగ్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్

పొదిలి, మేజర్ న్యూస్ : ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పొదిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్రావు, ఎస్సై వి.వేమన,నగర పంచాయతీ కమిషనర్ పూసల శ్రీనివాసరావులను బుధవారం హబీబుల్లా బేగ్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కరిముల్లా బేగ్ మరియు ఆ సంస్థ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అందరికీ దృశ్యాలువాలు, పూలమాలలతో సన్మానించి మిఠాయిలు అందజేశారు.సమాజానికి సంస్థ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను వారికి సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హబీబుల్లా బేగ్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు రబ్బాని మౌలానా,షేక్ షబ్బీర్, గౌస్ మొహిద్దిన్, జమీర్,సుధీర్ తదితరులు పాల్గొన్నారు.






## 82వేలకు గణేష్ లడ్డును దక్కించుకున్న టిడిపి నాయకులు బత్తిన

పొదిలి, మేజర్ న్యూస్ : మండలంలోని పోతవరం గ్రామంలో గణేష్ నిమజ్జన సందర్భంగా టీడీపీ నాయకుల బత్తిన వెంకటరావు గణేష్ లడ్డును రూ. 82,000కు పాట ద్వారా దక్కించుకున్నారు. టిడిపి మండల ఉపాధ్యక్షులు బత్తిన ఓబయ్య వెంకటరావు ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం కార్యక్రమం వైభవంగా జరిగింది.గ్రామ ప్రజలు యువకులు, మహిళలు చిన్నారులు ఉత్సాహంగా గులాములు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## విగ్రహ నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రత

వేటపాలెం, మేజర్‌న్యూస్: వినాయక చవితి సందర్భంగా వేటపాలెం మండలంలోని పొట్టి సుబ్బయ్య పాలెం సముద్ర తీరాన జరుగుతున్న వినాయక విగ్రహ నిమర్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా వేటపాలెం ఎస్సై ఎం.వెంకటేశ్వర్లు కట్టు దిట్టమైన ఏర్పాటు చేసినట్లు, ప్రజలు విగ్రహ నిమజ్జన కార్యక్రమంలో లోతుకు పోకుండా చూస్తున్నట్లు పోలీస్ అవుట్ పోస్ట్‌తో పాటు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం పోలీస్ సిబ్బంది, మెరైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా గణనాథునికి పూజలు

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలో వినాయక చవితి పండుగ పర్వదినం సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయక మండపాలలో కొలువై ఉన్న గణనాథునికి ఘనంగా పూజలు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలలో టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు బుధవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వహకులు శాలువాలతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# అక్రమ ఇసుక క్వారీపై అధికారుల దాడులు

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని జాతీయ రహదారి 216లో పందిళ్ళ పల్లిలోని సర్వే నెంబరు 102 సబ్ డివిజన్లో జరుగుతున్న అక్రమ ఇసుక క్వారీపై అధికారులు దాడులు నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ దాడుల్లో మూడు ట్రాక్టర్లను ఒక ప్రొక్లైనర్‌ను స్వాధీనం చేసుకున్నారు. వేటపాలెం తహసిల్దార్ పార్వతికి అందిన సమాచారం మేరకు వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు తో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించగా సోనపారంబోకులో అక్రమ ఇసుక దందా నడుపుతున్న శ్రీనివాసరావు క్వారి నీ గుర్తించి అక్కడ వున్న వాహనాలను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలియజేశారు. కాగా ఈ భూమి వివాదం కోర్టులో నడుస్తున్నప్పటికీ పట్టపగలే ఇసుక దందా నడపడం గమనార్హం. గత వైసీపీ ప్రభుత్వంలో చక్రం తిప్పిన శ్రీనివాసులు ఉమ్మడి ప్రభుత్వంలో సైతం బరితెగించడంపై చీరాల ప్రజానాయకుడు అండదండలు మెండుగానే ఉన్నాయి అని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా అక్రమ ఇసుక దందాను అరికట్టే విషయంలో అధికారులు మరో అడుగు ముందుకు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# విద్యా హక్కు చట్టంపై అవగాహన

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని మాచవరం గ్రామంలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి కె.భరత్ చంద్ర ఆదేశాల మేరకు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం విద్యాహక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఆరు నుండి పద్నాలుగు సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అందించడమే ఈ చట్టం ఉద్దేశమని తెలిపారు. బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని విద్యా హక్కు చట్టం మేరకు పేద పిల్లలకు సైతం కార్పొరేట్ విద్యను అందించే అవకాశం ప్రభుత్వం కల్పిస్తున్నదని ఈ అవకాశాన్ని పేద విద్యార్థులలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సెక్షన్-32 ప్రకారం విద్యాహక్కు




చట్టం ఉల్లంఘనకు గురైన పక్షంలో ఎవరైనా స్థానిక ప్రభుత్వానికి ఫిర్యాదు చేయవచ్చునని తదితర అంశాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ చైర్మన్ గంధం శ్యామ్యూల్ గెర్షోమ్, కోఆర్డినేటర్ పి.నవ కుమార్ పాల్గొన్నారు.



## వరద బాధితులకు రూ.1,23,700లు విరాళం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుతో ఇంఛార్జి గొట్టిపాటి లక్ష్మి ఆదేశాలతో వరద బాధితులకు తాళ్లూరు మండల తూర్పు గంగవరం టిడిపి నాయకులు అండగా నిలిచారు. గ్రామ టిడిపి తరఫున రూ.1 22,700లను వరద బాధితుల సహాయార్థం ఆర్థిక సహాయాన్ని దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కనిశెట్టి రామలక్ష్మయ్య, ఛాట్ల డాని, గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సులభ్ కాంప్లెక్స్ నిర్మాణంపై వివరణ

### -'సూర్య' కథనానికి స్పందన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బుధవారం నేటిదినపత్రిక సూర్యలో ప్రచురితమైన సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం ప్రారంభమెయ్యేనా అనేవార్తకు స్పందించిన పంచాయతీ కార్యదర్శి వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన సిఎస్‌పురం బస్టాండ్ సమీపంలో ఉన్న స్థలం గ్రామకంఠం కింద ఉన్నా శిథిలావస్థలో ఉన్న పురాతనగది గతంలో రెవెన్యూ చావిడి ఉన్నట్లు రెవెన్యూవారి ఆధీనంలో ఉన్నట్లు రెవెన్యూ వారి అనుమతి కావాలని అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న గదిని కూల్చివేయడానికి మరియు నిర్మాణమునకు తమకు నిధులు మంజూరు అయిన వెంటనే సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం ప్రారంభిస్తామని సంభందిత జిల్లాఉన్నతాధికారులకు పంచాయతీ కార్యదర్శి యస్.రాంప్రసాద్ వివరణ ఇచ్చారు. సమాజానికి ప్రజలకు అవసరమైన సమస్యలను ప్రచురించి పరిష్కరించడానికి కృషిచేస్తున్న సూర్య దినపత్రిక యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పలువురు అన్నారు.

## ఎస్సైవేమన మర్యాద పూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు

పొదిలి మేజర్ న్యూస్ : పొదిలి ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన వి వేమన ను బుధవారం అన్నవరం సర్పంచ్






పులి వెంకటేశ్వర్ రెడ్డి టిడిపి యువ నాయకులు కట్ట బ్రహ్మారెడ్డి పులి నాగిరెడ్డి కాకునూరు బ్రహ్మారెడ్డి పొదిలి మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరినరేష్ బాబు పొదిలి మండల టిడిపి యువ నాయకులు వెంకటరావు టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఐ ని కలిసిన శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

## వరద బాధితుల కోసం సిపిఐ విరాళాలు సేకరణ




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బాపట్ల జిల్లా సమితి, ది బాపట్ల టౌన్ కిరాణా అండ్ సిమెంట్ ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోలేరమ్మ గుడి సెంటర్, అంబేద్కర్ విగ్రహం సెంటర్, క్లాక్ టవర్ సెంటర్, రథం బజార్ సెంటర్ నందు విజయవాడ, గుంటూరు, బాపట్ల జిల్లా లోనే లంక గ్రామాలలో వరద ముంపు గురైన బాధితులకు విరాళాల సేకరణను ప్రారంభించారు సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, ఏఐటియుసి నియోజకవర్గం కార్యదర్శి మామిడి బత్తుల అశోక్, యేసు రత్నం,ఫణి,జాన్సన్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్వచ్ఛమైన గాలి దినోత్సవం ప్రతిజ్ఞ




బాపట్ల, మేజర్‌న్యూస్: కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారి ఆదేశాలు మేరకు సెప్టెంబర్ 9 2024 నుండి 13వ తేదీ వరకు అబ్జర్వెన్స్ ఆఫ్ క్లీన్ ఎయిర్ ఫర్ బ్లూ స్కైస్ క్యాంపెయిన్ లో భాగంగా ఇన్వెస్ట్ ఇన్ క్లీన్ ఎయిర్ నౌ అనే ఉద్దేశం పురస్కరించుకొని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు, జిల్లా ఎన్సీడీ నోడల్ అధికారిని డాక్టర్ సౌజన్య పాల్గొని సమావేశం నిర్వహించి వచ్చిన వారితో పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్లాస్టిక్ వస్తువులు వాడకం తగ్గిస్తామని, పునర్వినియోగింప దగిన పదార్థాలను ప్రోత్సహించడం ద్వారా, పునరుత్పాదక వనరుల స్వీకరించడం ద్వారా శిలజ ఇంధనాలపై ఆధారపడడాని తగ్గించడం మొక్కలు నాటడం ద్వారా ప్రకృతిని పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రతిజ్ఞ చేశారు. ఈ ప్రతిజ్ఞ కార్యక్రమము లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నందు పనిచేయు సిబ్బంది, సూపర్వైజర్ స్టాఫ్, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## మాసోత్సవాలను విజయవంతం చేయాలి: ఎంపీపీ లలిత కుమారి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా ఈనెల 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరుగనున్న పౌష్టికాహార మాసో త్సవాలను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి సూచించారు.స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ తో పాటు జడ్పిటిసి తిరువీదుల ఉదయభాస్కరి లు ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను సద్వినియోగ పరచు కోవాలన్నారు.అలాగే ఆకు కూరలు గుడ్లు పాలు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను గర్భిణీలు బాలింతరు నియోగించుకోవాలన్నారు.అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో భట్టిప్రోలు సెక్టార్ పరిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటరమణ, అంగన్వాడి కార్యకర్తలు, నాయకులు మల్లేశ్వరరావు,బాలాజీ పాల్గొన్నారు.

# ఉమ్మడి కుటుంబ సభ్యుల్లాగా మెలగాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జనసేన, తెలుగుదేశం, బిజెపి కూటమి క్రియాశీల కార్యకర్తలు, అభిమానులు ఉమ్మడి కుటుంబ సభ్యుల్లాగా కలసి మెలసి ముందుకు సాగాలని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనూరాధ కోరారు. బుధవారం ఆమె భట్టిప్రోలు విలేకరులతో మాట్లాడుతూ ఫ్లెక్సీలలో జరిగిన చిన్న పొరపాటును అడిగినందుకు గాను జనసేన కార్యకర్తలను అవమానించడం తోటి మిత్ర పార్టీగా సహేతుకం కాదని ఆమె అన్నారు. ఇటువంటి సమయాల్లోనే సంయమనం పాటించి ముందుకు సాగాల న్నారు.ఇటువంటి విషయాలు మన పార్టీల అధినాయకులకు తెలిసే విధంగా ప్రవర్తిం చడం సరికాదన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కృష్ణార్జునుల్లాగా రాష్ట్ర అభి వృద్ధికి పాటుపడుతున్నారని, ఇటువంటి విషయాలు జరిగితే వారి,వారి మనసు చిన్న బుచ్చుకుంటుందని ఆమె తెలిపారు. ఇటు వంటి పొరపాట్లు ఇక జరు గకుండా మున్ముందు కలసి మెలసి సహోదరుల్లాగా రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# వరద బాధితులకు రోటరీ సాయం



రేపల్లే, మేజర్‌న్యూస్: భారీ వర్షాలకు చిన్నాభిన్నమైన కుటుంబాలకు రేపల్లె రోటరీ క్లబ్ అండగా నిలిచింది. పెనుమూడి నదీ పరివాహక ప్రాంతంలో వందలాదిగా ప్రజలు సర్వం కోల్పోయారు. ఈ నేపథ్యన బాధితులకు చేయూతని ఇచ్చేందుకు రేపల్లె రోటరీ క్లబ్ ద్వారా ఇన్నర్ వీల్ అసోసియేషన్ విభాగాలు నడుం బిగించాయి.రేపల్లె రోటరీ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో జిల్లా రోటరీ 3150, నాలుగు లక్షల విలువ గల నిత్యవసర సరుకులను పెనుమూడి వరద ముంపు బాధితులకు అందించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ బాధితులకు రోటరీ క్లబ్ కిట్లను అందజేశారు. ఈ సంద్భంగా రోటరీ జిల్లా మాజీ గవర్నర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పుడూ ప్రజలకు ఇబ్బందులు ఎదురైనా రోటరీ తన వంతు సహకారం ఎల్లప్పుడు అందిస్తుందన్నారు. వరదలతో తీవ్రంగా నష్టపో యిన బాధితులకు తిరిగి సాధారణ స్థితికి చేర్చేందుకు జిల్లా రోటరీ3150 ద్వారా తమ వంతు సహకారం అందిస్తున్నా మని తెలిపారు. పరుచూరు చీరాల బాపట్ల పొన్నూరు తెనాలి ఇన్నర్ వీల్ విభాగాలు వరద బాధితులకు సాయం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రోటరీ క్లబ్ గవర్నర్ రాజశేఖర్ రెడ్డి డాక్టర్ విష్ణు పిడుగురాళ్ల శ్రీనివాస బాబు చీరాల, పరుచూరి గోపాలకృష్ణ ధనుంజయ్ రోటరీ క్లబ్ బృందం పాల్గొన్నారు.

# వరద బాధితులకు ఆహారం పంపిణీ



కర్లపాలెం,మేజర్‌న్యూస్: విజయవాడలోని సింగినగర్ వరద ప్రభావిత ప్రాంతంలో కర్లపాలెం మండలం కర్లపాలెం పంచాయతీకి చెందిన టిడిపి మైనార్టీ నాయకులు,మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ బాషా ఆధ్వర్యంలో 500 మందికి ఆహారం, మంచినీటిని అందజేశారు. సందర్భంగా మాజీ జడ్పీటీసీ గంపుల కన్నయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలు మేరకు బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు ఆహారంను మంచినీళ్లు అందించడం జరిగిందని తెలిపారు.సింగినగర్ లోని రాజునగర్ ,ఉడా ,వడ్ర కాలని లోని 500 మందికి ఆహారం, మంచినీరు అందజేసినట్లు బాష ( ఎమ్మెల్యే ) తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష, వార్డు మెంబర్ జానీ ,షేక్ ఇబ్రహీం, షేక్ రహంతుల్లా, షేక్ జిలాని, షేక్ అబ్దుల్ కలాం, షేక్ సుభాని ( బ్రాందీ షాపు ),షేక్ కరీమా ,కరిముల్లా, తాడికొండ వెంకటేశ్వర్లు, షేక్ అహ్మదా ,కలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీల వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును పునః సమీక్షించాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 కి విరుద్ధంగా జిల్లా ప్రాతిపదికన వర్గీకరణ అమలు చేస్తామన్న ఏపీ ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం. అని న్యాయవాదులు దోవా రమేష్ రాంజీ కర్రా ప్రతాప్ నాలాది పోతు రాజు పెరికల జీవన్ కుమార్ గుమ్మడి కుమార్ బాబు కొనకాల ప్రసాద్ ఎడ్ల గోపి రాజు ఎం చిన్న నాంచారయ్య కర్రా బాబురావు లు అన్నారు. ఎస్ సి.వర్గీకరణ కు వ్యతిరేకంగా బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కులాలను విభజిం చి పాలించి వారి ఉనికికే ప్రమాద ఘడియలు తీసుకొస్తారని భావించినటువంటి అంబేద్కర్ ఈ దేశంలో విభిన్న సంస్కృతులు సాంప్రదాయ ఆచారాలు పాటిస్తున్న టువంటి కులాలుగా ఉన్నటువంటి వర్గాలను అస్పృశ్యత అంటరాని తనం అనేటువంటి వివక్ష ఆధారంగా ఒక ఘాటిన కట్టిపడవేసారని, వారు ఆర్టికల్ 341 ప్రకారం భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉన్నారని అటువంటి వర్గాలను విభజించి పాలించాలని ప్రభుత్వాలు కుట్ర పన్నడం శోచనీ యమ న్నా రు. జాతీయ ఎస్సీ కమిషన్ ఎస్సీ ఎస్టీ పార్లమెంటరీ ఫోరం అభిప్రాయాలకు తావీయకుండా దేశంలో ఉన్నటు వంటి మెజార్టీ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానాలు పార్లమెంటు మద్దతు రాష్ట్రపతి ఆమోదంతో నిమిత్తం లేకుండా ఆర్టికల్ 341 కి సం బంధం లేని విధంగా సుప్రీంకోర్టు ఆదేశాలను ఇవ్వటం రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధ మన్నారు. సుప్రీంకోర్టు నిర్ణయాన్ని హర్షిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లోని పాలక పార్టీ పెద్దలు జిల్లాల వారీగా వర్గీకరణ అమలు చేస్తామని నే తిబీర వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నా రు.

## చిరుధాన్యాలు వలన పౌష్టిక ఆహార లోపాన్ని అధిగమించవచ్చు



రేపల్లే, మేజర్‌న్యూస్: చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా పౌష్టిక ఆహార లోపాన్ని అధిగమించవచ్చునని రేపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పేటేరు సెక్టార్ సూపర్వైజర్ రజిని అన్నారు. ఈ నెల ఒకటో తేదీ నుండి 30వ తేదీ వరకు జరుగుతున్న పౌష్టికాహార మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం రేపల్లె రూరల్ మండలం పేటేరు సెక్టార్ నందు పౌష్టికాహార మీద ఐసిడిఎస్ కార్యకర్తలకు అవగాహన కల్పించారు . కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు వాణి, అరుణ, కుమారి, హైమావతి, మోహిని కుమారి, రేపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ శివ జ్యోతి, ఇన్చార్జి సిడిపిఓ మాణిక్యం, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

## గణేష్ యూత్ వినాయక చవితి ఉత్సవాలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం కుమ్మరిపాలెం గణేష్ యూత్ ఆధ్వర్యంలో రెండు లడ్డులు పాట బుధవారం పాడిన వారు మొదటి లడ్డు మోతుకూరి పెద్ద సాంబయ్య రూ. 39,000 లు, రెండవ లడ్డు మన్నెం పల్లి మార్కండేయులు రూ. 25000 లు పాట దక్కించుకున్నారు. గత 19 సంవత్సరాల నుండి కుమ్మరిపాలెం గణేష్ యూత్ గణేష్ ఉత్సవములు నిర్వహిస్తున్నారు.అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వామివారి నిమజ్జనోత్సవం సూర్యలంక సముద్రంలో జరిగినది. కార్యక్రమంలో మోతుకూరి నాగార్జున, రాలి గోపీచంద్ గణేష్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకు పదివేలు అందించిన గాదె



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె మధుసూదన రెడ్డి పిట్టలవానిపాలెం మండల కేంద్రం లోని గణేష్ నగర్ నందు నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలకు 10,000/- నగదును పంపించగా గాదె యువసేన వారు ఉత్సవ కమిటీ వారికి గ్రామ పెద్దల సమక్షంలో అందించారు.

## ఘనంగా వినాయకుని నిమజ్జనం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: భక్తితో పూజిస్తే భక్తుల విఘ్నాలను తొలగించే స్వామి విఘ్నేశ్వరుడు అని బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు నక్కల వెంకటస్వామి అన్నారు. కర్లపాలెం మండలం నర్రావారిపాలెం గ్రామంలో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకునికి పంచామృత స్నపన, సహస్రనామ పూజ ,నీరాజనం ,మంత్ర పుష్పము పూజలను నిర్వహించారు. అనంతరం విఘ్నేశ్వరుని నిమజ్జన కార్యక్రమం సందర్భంగా గ్రామంలోని అన్ని వీధులలో ఊరేగింపు నిర్వహించారు .గ్రామంలోని యువకులు మహిళలు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు జరిపించారు .అనంతరం పొన్నాల కాలువలో నిమజ్జనం చేశారు.

## వినాయకునికి పూజలు చేసిన సర్పంచ్ వెంకటలక్ష్మి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం ఎట్రావారి పాలెం గ్రామ బ్రహ్మంగారి గుడి వద్ద ఏర్పాటు చేసిన వినాయకునికి గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి ,శ్రీని వాసరెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వహించిన వినాయకుని చేతిలోని లడ్డుకు వేలం పాట నిర్వహించగా 4500 రూపాయలకు రామలింగం శ్రీనివాసరెడ్డి పాడారు.సాయంత్రం మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో స్థానిక తుంగభద్రలో నిమజ్జనం చేశా రు. ఈకార్యక్రమంలో తుమ్మా గోవర్ధన రెడ్డి కవిత, తు మ్మా శ్రీనివాసరెడ్డి రత్తమ్మ దంపతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అల్లూరు రెడ్లపాలెంలో పోషకాహార మాసోత్సవాలు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: పోషకాహార మాసోత్స వాల లో భాగంగా అల్లూరు పంచాయతీలోని అల్లూరు రెడ్ల పాలెంలో పోషకాహార మహోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపట్ల ప్రాజెక్టు సిడిపిఓ లక్ష్మీపార్వతి మరియు ఛందోలు సెక్టర్ పరిధిలోని సూపర్వైజర్ ఏ అరుణకుమారి పాల్గొన్నారు. సిడిపిఓ లక్ష్మీ పార్వతి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారం గురించి ఆకుకూరల ప్రాముఖ్యత చిరుధాన్యాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ఏఎన్ఎం సిహెచ్.అరుణ కుమారి, సిహె చ్ నాగమణి,గర్భవతులు, బాలింతలు,తల్లులు మరియు ఆశవర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు సువర్చల, పి.లావ ణ్య,పి. శివకుమారి, బి.ఉమా దేవి,టి. ఉషారాణి తదితరు లు పాల్గొన్నారు.

## వినాయకుని లడ్డు 35 వేలకు దక్కించుకున్న దేవిరెడ్డి బ్రదర్స్



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం గణప వ రం గ్రామంలోని కాపు కమిటీ హాలు వద్ద వినాయ కునికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వ రుడి చేతిలోని లడ్డుకు వేలం పాట నిర్వహించగా దేవిరెడ్డి బ్రదర్స్ 35,500 కు దక్కించుకున్నారు. అనం తరం వినా యకున్ని గ్రామంలో ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు.

## శ్రీరామ్ గౌడ్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: చెరుకుపల్లి గౌడ పాలెంకు చెందిన శ్రీరామ గౌడ్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం వినాయక నిమర్జనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుకుపల్లి టిడిపి టౌన్ అధ్యక్షులు నాగుల పున్నారావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి శ్రీరామ గౌడ్ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నారు. గ్రామస్తులు సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ గౌడ్ యూత్ అధ్యక్షులు లచ్చి రామారావు కాటూరి శ్రీహరి, వాకా సాయి నాగుల శ్రీను, వాకా గోపి మేక ప్రసాదు నాగుల బాబు వాకాసాయి కాటూరి కృష్ణయ్య నాగుల వెంకటేశ్వరరావు వాక వెంకటేశ్వర్లు లచ్చి వెంకటేష్ ఈ ఊరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మకేర్ చారిట్రబుల్ ట్రస్ట్ దుప్పట్లు పంపిణీ



రేపల్లే, మేజర్‌న్యూస్: వరద బాధితులకు అమ్మకేర్ చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారం ఎంతో అభినందనీయమని తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివ ప్రసాద్ అన్నారు. బుధవారం రేపల్లె మండలం పెనుమూడి పల్లెపాలెంలో ప్రజాసంఘాలు నిర్వహణలో అమ్ముకేర్ చారిట్రబుల్ ట్రస్ట్ సహకారంతో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనగాని. శివప్రసాద్, సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ అమ్ము కేర్ ట్రస్ట్ సభ్యులు దుర్గారావు లు మాట్లాడుతూ కృష్ణానది తీరప్రాంతంలో వరదలు వల్ల ప్రజలు సర్వం కోల్పోవడంతో అనేకమంది స్పందిస్తూ సహాయం చేస్తున్నారు దానిలో భాగంగా అమ్ముకేర్ చారిటబుల్ ట్రస్ట్ వాళ్ళ దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు.150 మందికి దుప్పట్లో పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాలా నాయకులు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బాపట్ల జిల్లా అధ్యక్షురాలు కే.ఝాన్సీ,రేపల్లె ప్రాజెక్ట్ అంగన్వాడీ వర్కర్లు సిహెచ్. ఆదిలక్ష్మి, వెంకటలక్ష్మి, డివైఎఫ్ఐ యువజన సంఘం నాయకులు కే.లక్ష్మణరావు, కే.గోపి,ముఠావర్కర్స్ యూనియన్ నాయకులు ఎన్.రామారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జె.ధర్మరాజు,అమ్ముకేర్ ట్రస్ట్ నుండి ఆర్.భార్గవి, సిహెచ్ మణికంఠ,స్థానిక ప్రజాప్రతినిధులు పంతానీ.మురళి, ఉప్పాల.శ్రీనివాసరావు,ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వశాంతి పబ్లిక్ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అకాల వర్షాలు,వరదల కారణంగా స్థానిక విశ్వశాంతి పబ్లిక్ స్కూల్లో జరుపవలసిన ఉపాధ్యాయ దినోత్సవంను బుధవారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కరస్పాండెంట్ ఎమ్ పి వెంకట్రావు అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థానంలో చేరుకోవడానికి జాతీయ ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో 14 మందిని జాతీయస్థాయిలో ప్రతిభ సాధించడానికి కృషి చేసిన భట్టిప్రోలు మండల విద్యాశాఖ అధికారిగా అందరి మనల్ని పొందుతున్న మండల విద్యాశాఖ అధికారి ఎన్ దేవరాజ్,అలాగే ఎంతోమంది విద్యార్థులకు ఉపాధ్యాయులకు డిజిటల్ కంటెంట్ అందించడంలో కృషి చేసిన కారణంగా విద్యార్థులకు క్విజ్,ఎన్ ఎం ఎం ఎస్, టాలెంట్ టెస్టులలో ప్రతిభ చూపిన కారణంగా ఏ పి ఎస్ ఎస్ టి ఎఫ్ ఫోరం తరపున వరద ప్రాంతాల్లో ఉన్న విద్యార్థిని,విద్యార్థులకు బుక్స్ ,బ్యాగ్స్ పంపిణీ చేసిన సందర్భంగా వెల్లటూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో సోషల్ టీచర్ గా పనిచేస్తున్న గుర్రం మురళీమోహన్ కు ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి సత్కరించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎం.పి వెంక టరావు, ప్రధానోపాధ్యాయులు ఫణి పార్థసారథి,ప్రైమరీ ఇన్చార్జి ఝాన్సీ,పి ఈ టి లు తదితరులు పాల్గొన్నారు.

## పెరాల్సిస్‌తో బాధపడుతున్న రత్నకుమారికీ హెల్పింగ్ హ్యాండ్ చేయూత




మార్టూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో అంబేద్కర్ కాలనీలో నివాసం ఉంటున్న జంద్రాజు పల్లి నాగేశ్వరరావు కుమార్తె గడ్డం రత్నకుమారి కొద్ది రోజులుగా పెరాల్సిస్ వ్యాధితో బాధపడుతుంది. దీంతో పాటు రెండు కాళ్లు, నడుము పనిచేయనీ పరిస్థితుల్లో మంచానికి పరిమితమైన రత్నకుమారికీ ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోషణ కష్ట తరంగా ఉందని తల్లిదండ్రులు మనోవేదనకు గురైన నేపథ్యంలో విషయం తెలుసుకున్న హెల్పింగ్ హ్యాండ్ సభ్యులు వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు ఎంతో కొంత చేయూతనిచ్చేందుకు ముందుకు వచ్చారు. మంగళవారం హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. మరో దాత 25 కిలోల బియ్యం బస్తా అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఖాదర్ వలీ మాట్లాడుతూ అన్ని విధాలా అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. నాగేశ్వరరావు హెల్పింగ్ హ్యాండ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు పఠాన్ ఖాదరవలి, కమిటీ సభ్యులు కే.హరిబాబు (రిటైర్ యస్.ఐ), పుట్ట అయ్యప్పస్వామి, ముల్లా సైదా,(ఎన్టీఆర్), షేక్ హబీబా, శిల్ప కోటేశ్వరరావు, మినగంటి పోతురాజు, బొల్లాపల్లి పొలు, అమిర్ బాషా, ఎస్.కె కాలేశా, షేక్ ఫారుక్ పాల్గొన్నారు.

# వైభవంగా వినాయక నిమజ్జనం







పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: వినాయకచవతి నుంచి ఐదురోజులుగా పూజలు అందుకున్న గణనాథులను బుధవారం సాయంత్రం నిమజ్జనం చేశారు. పుల్లలచెరువు కేంద్రం, మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన మండపాలలో కొలువుదీరిన గణ నాథులకు విశేష పూజలు చేశారు. బుధవారం సాయంత్రం పుల్లలచెరువులోని కాటివీరన్న చెరువులో నిమజ్జనం చేశారు. పుల్లలచెరువు యస్ఐ బాబురావు అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేకంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**ఘనంగా వినాయకుని నిమజ్జనం**

మండల కేంద్రంలోని గాంధీ బొమ్మ సెంటర్లో, కమ్మవారిపల్లె ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయకస్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు గ్రామ ప్రజలకు అన్నదానం చేశారు.అనంతరం గ్రామంలోని వినాయకుని అక్కడి నుం చి ఊరేగింపుగా ఊరేగించి కాటివీరన్నచెరువుకు నిమజ్జ నానికి తరలించారు. యువత ఉత్సాహంగా నిమజ్జనంలో పాల్గొ న్నారు. వినాయకుని లడ్డు ప్రసాదాన్ని లడ్డూ పాటలో లడ్డు దక్కించుకున్న వారిని కమిటీ సభ్యులు ఘనంగా సత్కరిం చారు.

**ఘనంగా గణనాథుని నిమజ్జనం**

వెల్లిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని నాగిరెడ్డిపల్లి పంచాయతీలో ఏర్పాటుచేసిన గణపయ్య విగ్రహం అశేష పూజలను అందుకుంది అనంతరం ఘనంగా నిమజ్జనం జరుపుకుంది ఈ సందర్భంగా సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు రెడ్డి దంపతులు వినాయకుని వద్ద ఘనంగా పూజలు నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమంలో సైకం స్వర్ణ ఏడుకొండలు, సైకం శివ, సైకం మాలకొండారెడ్డి, మీసాల నారాయణ యాదవ్, పిల్లి కృష్ణా రెడ్డి, మడతల సూర్యనారాయణ రెడ్డి, మీసాల రవి యాదవ్, తమ్మనేని శివకోటి రెడ్డి పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం



పామూరు, మేజర్‌న్యూస్: వినాయక చవితి పండుగ పర్వదిన సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను బుధవారం మండలంలో నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు. విద్యుత్ దీపాలతో అలంకరించిన వాహనాల్లో డీజే మ్యూజిక్ తో పాటు కొన్ని చోట్ల భజంత్రీ లతో నిమజ్జన కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. యువతి, యువకులు నిమజ్జన కార్యక్రమంలో విగ్రహాల వద్ద డీజే నృత్యాలు బానసంచాలతో భారీ ఎత్తున పట్టణంలో ఊరేగించారు. పట్టణంలోని చెరువులో వినాయక విగ్రహాలకు నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ భీమా నాయక్ పర్యవేక్షిస్తూ జాగ్రత్తలు తీసుకున్నారు.

## శిద్దా సూర్యప్రకాశరావు జన్మదిన వేడుకలు



దర్శి, మేజర్‌న్యూస్: వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ట్రెజరర్ శిద్దా సూర్యప్రకాశరావు జన్మదిన వేడుకలను దర్శిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శినాపురి వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యం లో శిద్దా సూర్య ప్రకాశ రావు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఆయన జన్మదిన సందర్భంగా దర్శిలోని చవట పాలెం రోడ్డులో గల భవిత వికలాంగుల స్కూల్ నందు పిల్లలకి బుక్స్, పెన్స్, స్వీట్లు, బిస్కెట్స్, అల్పాహారం పంపిణి చేశారు. వర్కర్స్‌కి చీరలను పంపిణీ చేశా రు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురా లు మునగా లక్ష్మీ కుమారి, ప్రధాన కార్య దర్శి తల్లం సావిత్రి, కోశాధికారి పరు చూ రి దుర్గా కుమారి, వాసవియన్స్ పాల్గొన్నారు.

## త్రో బాల్‌కు 12 మంది ఎంపిక



దర్శి, మేజర్‌న్యూస్: జిల్లా స్థాయి త్రో బాల్ పోటీలో పాల్గొనేందుకు చందలూరు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో బుధవారం క్రీడాకారులు ఎంపిక జరిగింది. సెలెక్షన్‌లో 80 క్రీడాకారులు పాల్గొనగా 12 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం గురు ప్రసాద్ తెలిపారు. క్రీడాకారులు ఎంపికలో జాయింట్ సెక్రెటరీ పాఠశాల హెచ్ఎం ఘురు ప్రసాద్, పాఠశాల పిడి సోము అంజిరెడ్డి, గంగదేవపల్లి పీడీ రత్నం, జిలాని, పాఠశాల సీనియర్ ఉపాధ్యా యులు పీపీ రెడ్డి, పాఠశాల ఉపాధ్యా యులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# 17తో ముగియనున్న పిజి అడ్మిషన్‌కు దరఖాస్తు గడువు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : దామాచర్ల సక్కుబయ్యమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ, పిజి కళాశాల(స్వయంప్రతిపత్తి) ఒంగోలులో ఎంఎస్‌సీ, (కంప్యూటర్ సైన్స్) కోర్సులో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేయబడింది. పీజీ ప్రవేశాల చివరి తేదీ ఈనెల 17గా నిర్ణయించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకునే పిజీ సెట్-2024 అర్హత పొందిన అభ్యర్థులు వెంటనే సంప్రదించాలి. అర్హత సాధించిన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి 100 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ (స్కాలర్‌షిప్) అందుబాటులో ఉంది. మా కళాశాలలో స్వయంప్రతిపత్తి, విధానంతో అనేక ప్రయోజనాలు కలిగి ఉండడం విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలలో కీలక పాత్ర పోషిస్తుంది. కాబట్టి, ఆంధ్రప్రదేశ్ లోని అత్యుత్తమ మహిళా కళాశాలలలో ఒకటైన మా కళాశాలలో చేరి, మీ భవిష్యత్తు కోసం ఉత్తమమైన విద్యను ఎంపిక చేసుకోండి. పీజీ ప్రవేశాల చివరి తేదీ: 17.09.2024 వివరాల కోసం వెంటనే దామాచర్ల సక్కుబయ్యమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ పి.జి. కళాశాల(స్వయంప్రతిపత్తి), ఒంగోలు ను సంప్రదించాలని కోరారు.



# గణపయ్యకు ప్రత్యేక పూజలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలో 60 అడుగుల రోడ్డులోపల గుప్తా స్క్వేర్ వ్యాపార సముదాయం నందు వ్యాపారస్తులు అందరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడు భక్తుల నుండి విశేష పూజలు అందుకుంటున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమిటీ సురేష్, హరి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లవాడ్లపల్లిలో పోష్ఠికాహార మాసోత్సవాలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని గొల్లవాడ్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోష్ఠికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ హైమావతి, విశ్రాంతమ్మ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమానికి సంబంధించిన ప్లెక్సీతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హైమావతి మాట్లాడుతూ తల్లులకు పిల్లలకు పోష్ఠిక ఆహారం అందించడం వలన మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. గర్భవతులకు పోష్ఠిక ఆహారం అందిచడం వలన తల్లి, పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం గుడ్లు, పాలు, అన్నం, ఆకు కూరలతో మంచి బలవర్ధకమైన ఆహారం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క తల్లి పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపతి ప్రకాశంకు అభినందనలు వెల్లువ

**- సన్మానించిన నూతన జిల్లా అధ్యక్షులు సైదా, నేతలు**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మూడోసారి రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా నియమితులైన శ్రీపతి ప్రకాశంకు అభినందనలు వెల్లువెత్తున్నాయి. ఒంగోలులోని శ్రీపతి ప్రకాశం నివాసంలో ప్రకాశం నూతన అధ్యక్షులు షేక్ సైదా, సంతనూతలపాడు కాంగ్రెస్ పార్టీ బాధ్యులు పాలపర్తి విజేష్ రాజ్, యువజన కాంగ్రెస్ నాయకుడు కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం నూతనంగా నియమితులైన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సైదా కిశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీపతి మాట్లాడుతూ జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు అందరిని ఒక తాటిపై తేవాలని అందరినీ కలుపుకుపోవాలని డిసిసి అధ్యక్షులు సైదా కి తెలియజేశారు.ఒక మైనారిటీ కి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఇవ్వడం పిసిసి అధ్యక్షురాలు షర్మిల అమ్మకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పౌష్టికాహారంతో తల్లి బిడ్డ ఆరోగ్యం శ్రేయస్కరం



కనిగిరి, మేజర్‌న్యూస్: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లి పుట్టబోయే బిడ్డ ఆరోగ్య వంతంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఎమ్ వి ఎస్ పార్వతి తెలిపారు .మండలంలోని తక్కెళ్ళపాడు అంగనవాడీ కేంద్రంలో బుధవారం పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు .గర్భవతులు, బాలింతలు, డ్వాక్రా సభ్యులు, ప్రీస్కూల్ పిల్లలకు పోషకార ప్రాముఖ్యతను గురుంచి అవగాహన కల్పించారు. ఆకుకూరలు, అంగన్వాడీ కేంద్రంలో సరఫరా చేసే పోషక పదార్థాల వల్ల కలిగే లాభాలు గురుంచి వివరించారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అట పాటల ద్వారా విద్యను అందించడం జరుగుతుందన్నారు. 3 నుండి 6 సంవత్సరముల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపాలని కోరారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు శైలజ, రమణమ్మ, డ్వాక్రా గ్రూప్ సభ్యులు, గర్భిణీ స్త్రీలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



# వరద బాధితులకు అండగా సిపిఐ

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: వరద బాధితులకు అన్నివేళలా సిపిఐ అండగా వుంటుందని సిపిఐ నియోజాక వర్గ కార్యదర్శి డి.శ్రీనివాస్ అన్నారు. త్రిపురాంతకం మండల కేంద్రంలో వరద బాధితులకు సిపిఐ బృందం విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ విరాళాల సేకరణ సిపిఐ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈ విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. మండలంలో పలు వ్యాపార దుకాణాల్లో, పలువురు సిపిఐ సానుభూతి పరుల ద్వారా విరాళాల సేకరించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి డి.శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వదలల్లో కొట్టుకుపోయిన గృహాలను వెంటనే నిర్మించాలి. వరద నీటి సమస్తం కోల్పోయిన ప్రతి కుటుంబానికి ఆర్థిక, నిత్యావసర సరుకులను వెంటనే అందించాలని వారు డిమాండ్ చేశారు. వరద బాధితులకు ప్రతి కుటుంబానికి బారతః కమ్యూనిస్టు పార్టీ సహాయం అందిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బాణాల రామయ్య, సునీల్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.




# ఎస్సీ వర్గీకరణ తీర్పుపై ఉద్యమం ఆగదు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎస్సీ వర్గీకరణ తీర్పుపై ఉద్యమం ఆగదని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిళ్లా చెన్నయ్య స్పష్టం చేశారు. బీఎస్పీ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి వర్గీకరణకు వ్యతిరేకంగా ఢిల్లీలో చేస్తున్న ప్రతిఘటన కార్యక్రమానికి మద్దతుగా మాజీ ఎంపీ హర్ష కుమార్ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు బిల్లా చెన్నయ్య ఒంగోలు నగరంలో ప్రతిఘటన ర్యాలీని చేపట్టారు. స్థానిక అంబేద్కర్ భవన్ నుండి చర్చి సెంటర్ వరకు నిరసన ర్యాలీ చేపట్టి, మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిళ్లా చెన్నయ్య మీడియాతో మాట్లాడుతూ ఆర్టికల్ 341 ప్రకారం పార్లమెంట్లో బిల్లు సవరణ చేయకుండా కులాలను విడగొట్టేటువంటి అధికారం సుప్రీంకోర్టుకు గాని రాష్ట్రపతికి గానీ రాష్ట్ర ప్రభుత్వాలకు గాని ఉండదని దీనిని మేము రాజ్యాంగబద్ధంగా సుప్రీం కోర్టులోనే ఎదుర్కొంటామని తెలియజేశారు. అంతే కాకుండా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో ఏబిసిడి వర్గీకరణను క్రిమిలేయర్‌తో యాడ్ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. క్రిమిలేయర్‌ను అనుసంధానిస్తే భవిష్యత్తు తరాలకు వారికి ఎటువంటి రిజర్వేషన్లు ఉండవని దాని ద్వారా షెడ్యూల్ కులాల వారు తీవ్రంగా నష్టపోతారని కాబట్టే ఏబిసిడి వర్గీకరణను మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని దానికోసం మా ప్రాణాలు పోయిన ఈ వర్గీకరణ ఎదుర్కొంటామని తెలియజేశారు. అంతేకాకుండా బిజెపి టిడిపి పార్టీలు తమ రాజకీయ లబ్ధి కోసం కలిసి ఉన్న కులాలను విడదీస్తున్నాయన్నారు.

# నేడు, రేపు ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

దర్శి, మేజర్‌న్యూస్: మండల స్థాయిలో గురు, శుక్రవారం ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల యు.టి.ఎఫ్ అధ్యక్షులు ఎం.శ్రీను తెలిపారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భముగా త్యాగధనులను స్మరించుకుంటూ ఉపాధ్యాయుల, ఉద్యోగుల హక్కుల కోసరం పోరాడిన విధానాన్ని స్మరించుకుంటూ భావితరాల భవిష్యత్ లక్ష్యాల కోసం అడుగులు వేయుటకు యువతరాన్ని తయారు చేయుట కొరకు డిసెంబరు 14, 15, 16, 17 తేదిలలో కాకినాడనందు అంగరంగ వైభవంగా స్వర్ణోత్సవ సంబరాలు నిర్వహిస్తున్న సందర్భంగా ఉపాధ్యాయులకు ఆటల పోటీలు దర్శి మండల స్థాయిలో గురువారం, శుక్రవారం సాయంత్రం 4గం.ల నుంచి బాలుర ఉన్నత పాఠశాలలో రన్నింగ్, వాకింగ్, జావలెన్త్రో, షాట్ పుట్, క్యారమ్స్, చెస్, షటిల్ పోటీలు, క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దర్శి మండల స్థాయిలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఈ క్రీడలలో పాల్గొని జయప్రదం చేయాలని మండల అధ్యక్షులు మీనిగ శ్రీను, ప్రధాన కార్యదర్శి పి.ఖాశిం, సహాధ్యక్షులు అట్లూరి రామారావు, కోశాధికారి కె.రామరావు, గౌరవ అద్యక్షులు యల్లమందారెడ్డి, జిల్లా కార్యదర్శులు డి.వెంకటరెడ్డి, టి.రాజశేఖర్లు తెలిపారు.



# పండ్ల తోటలను పరిశీలించిన ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ పీవీ రమణ

మార్కాపురం రూరల్, మేజర్ న్యూస్: మండలంలోని తిప్పాయపాలెం, పెద్ద యాచవరం, ఇడిపూరు గ్రామాల యందు బుధవారం ఏపీఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ పీ.వీ.రమణా రైతు సేవా కేంద్రం సిబ్బంది చేస్తున్న ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. తిప్పాయపాలెం గ్రామపరిధిలోని బత్తాయి తోటలను సందర్శించి, అందులో జింక్ దాతు లోపం ఉందని, దాని నివారణకు ఎకరాకు 1000 మిల్లి.లీటర్ల జింక్ జీవన ఎరువును డ్రిప్ ద్వారా పంపవచ్చని, లేదా 2 నుంచి 5గ్రాములు జింక్ సల్ఫేట్ 10రొజులకు ఒకసారి 3సార్లు పిచికారి చేయాలని రైతులకు సలహాలు ఇవ్వడం జరిగింది. అలానే రైతులకు రాయితీ పై అందించిన డ్రిప్ పరికరాలను కూడా పరుశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డ్రిప్ జిల్లా సమన్వయ అధికారి ఓబయ్య , వీ.హెచ్.ఏ శివశంకర్ నాయక్ మరియు రైతులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా టిప్పర్లు పట్టివేత



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు టిప్పర్లను మంగళవారం అర్ధరాత్రి సమయంలో మద్దిపాడు మండల పరిధిలోని వెల్లంపల్లి శివారు ప్రాంతంలో మద్దిపాడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మద్దిపాడు ఎస్సై శివరామయ్య తెలిపిన వివరాల ప్రకారం రోజువారి తనిఖీలలో భాగంగా వినాయక చవితి ఊరేగింపుల పర్యవేక్షణలో భాగంగా వెల్లంపల్లి వైపు వెళుతుండగా దారిలో మూడు టిప్పర్లు ఎదురైతే అనుమానం వచ్చి ఆపి పరిశీలించగా అవి ఎటువంటి పత్రాలు లేని అక్రమంగా ఇసుక తరలిస్తున్నటువంటి వాహనములై ఉండగా వాటిని అదుపులోకి తీసుకొని మైనింగ్ అధికారులకు అప్పగించారు.